కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అన్ని కలిమి అణగి
గ్రహ్ణి పెరుగుతూ, అజీర్ణము
లకు ఉపశమనాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్,
18/1. & 19. లోయర్ చిత్పూర్ రోడ్
కలకత్తా - 1.

Regd. No. M. 1118

సంపుటం 47 సంచిక 110

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

1895 నుండి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS

301187

బుధవారం 20-7-1960 | xxx | THE ANDHRA PATRIKA - MADRAS | 6 పుటలు 7 నయాపైసలు

పోచంపాడు ప్రాజెక్టు మూడవ ప్రణాళికలో కూడా అసంభవం

ఆంధ్రలో కొత్త ప్రాజెక్టులకు డబ్బు చాలదని కేంద్ర ఉపమంత్రి జవాబు

ఆర్.బి. 47 విమానం కూల్చివేత

రష్యాకు అమెరికాతీవ్రనిరసన

వాషింగ్టన్, జులై 18: జులై 1వ తేదీన తన ఆర్. బి. 47 విమానాన్ని ఆర్కటిక్‌లో కూల్చి అందులోని పైమానికుల నిరువురిని నిర్బంధించినందుకు అమెరికా రష్యాకు తన తీవ్రమైన ఆక్షేపణ తెలియచేస్తూ ఆ చర్యను అశాస్త్రీయంగా పేర్కొన్నది.

సోవియట్ విదేశాంగశాఖకు నేడు అందచేయబడిన పత్రంలో అమెరికా, తన పైమానికులను వెంటనే విడుదల చేయాలనే కోరికను పునరుద్ఘాటిస్తూ తమ పైలెడ్ స్టేట్సు రాయబార కార్యాలయోద్యోగి ఒకరు పైమానికులను వెంటనే చూసే లేర్పాటు చేయాలని కోరింది.

ఇప్పుడు అమలు జరుగుతున్నవాటిని పూర్తి చేస్తే చాలని భారత ప్రభుత్వ భావం

అంచనాలో నూటికి 5 వంతులు ఖర్చుగాకపోతే ప్రణాళికలో వంశధారకుకూడా అవకాశం శూన్యం

హైదరాబాద్, జులై 19: కేంద్ర ప్రభుత్వ ఉపమంత్రి శ్రీ జెనుభ్‌లాల్‌హథీ నిన్న ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాటాడుతూ పోచంపాడు ప్రాజెక్టు తృతీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చే విషయమై ఇదమిద్ధమని చెప్పలేమన్నారు. తృతీయ పంచవర్ష ప్రణాళికలో రెండవ పంచవర్ష ప్రణాళికలో ప్రారంభించిన ప్రాజక్టుల నిర్వహణకే దాదాపు రు. 90కోటు అవసరమనీ అందువల్ల కొత్త ప్రాజెక్టులు ఎంతవరకు సాధ్యమో చెప్పడం కిష్టమనీ అన్నారు.

అయితే గోదావరిపై పోచంపాడు ప్రాజక్టు నెలుగుదులో పడినదని తెలంగాణా ఆంధ్రప్రాంత సభ్యులు వెల్లడించిన భయం కేంద్ర ఉపమంత్రి వెల్లడించిన అభిప్రాయము వల్ల బలపడింది తృతీయ పంచవర్ష ప్రణాళికలో నీటిపారుదల కార్యక్రమాలకు కేంద్రం రు 650 కోట్లు కేటాయించింది. ఇందులో రు.470 కోట్లు రెండవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన ప్రణాళికల అమలుకే సరిపోతుంది. అదిగాక రు 80 కోట రూపాయలు మురుగునీరు పారుదల, వరద నిరోధక పథకాలకు కేటాయిస్తున్నారు. అందులోనూ పంజాబ్‌లోని బియాస్ ప్రాజక్టుకు 60 కొట్లు, గండక్ ప్రాజక్టుకు రు 20 కోటు అవుతుందని అంచనా వేస్తున్నామన్నారు.

మిగతా రు 50 కోట్ల రూపాయలలో ఇతర రాష్ట్రాలు అన్నింటికీ సహాయం చేయవలసి వుంటుంది. అందువల్ల నీటిపారుదల పథకాలకు ప్రణాళికా సంఘం కేటాయించిన మొత్తము చాలదని ఆందోళన బాగా వున్నది. అందులోను కేరళలో ఆహార కొరత వున్నదని ఎంచి నప్పుడు ఇంత కొద్దిమొత్తము ఎందుకు కేటాయించారో దుర్గ్రాహ్యంగా వున్నది.

తృతీయ ప్రణాళికలో నీటి పారుదల పథకాలను అంధ్రలో అమలు చేయడానికి 110 కోట్లు రూపాయలు ప్రణాళికా సంఘమువారు ముసాయిదాలో కేటాయించారు. ఇందులో ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పని జరుగుతున్న నాగార్జునసాగర్ ప్రాజక్టుకు 56 కోట్లు ఇస్తున్నామని, ఆ ప్రాజక్టు పూర్తిఅయితే ఫలసాయానికి కొత్త భూములు రాగలవని శ్రీ హథీ అంటున్నారు. నాగార్జునసాగర్ ప్రాజక్టు తెలంగాణాలో కొంత ప్రాంతానికి తోడ్పడినా బాగా వెనుకబడిన ఆరు జిల్లాలకు ఉపయోగపడే పోచంపాడు ప్రాజక్టును ప్రారంభించే విషయంలో ఇప్పుడు నిర్వహిస్తున్న ప్రాజక్టులు వెంటనే పూర్తి చేస్తే మంచిదనే ధోరణిలో కేంద్ర ప్రభుత్వము వున్నది.

పోచంపాడు, వంశధారకు ఆటంకాలా?

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మొత్తము పథకానికి కేటాయించిన సొమ్ములో నూటికి 5 వంతులు ఖర్చు అయిన ప్రాజక్టులనే తృతీయ ప్రణాళికల జాబితాలోకి తీసుకుంటామని, మిగతా కొత్త ప్రాజక్టుల లెక్కలోకి వస్తాయని ప్రణాళికా సంఘము ఆంధ్ర ప్రభుత్వానికి తెలియజేసినది. ఆలెక్కకు వస్తే వంశధారకు ఈ ఏడాదిలో దాదాపు 70 లక్షల రూపాయలు ఖర్చు చేయవలసివుంది. చెయకపోతే, రాష్ట్ర ప్రభుత్వము పథకాన్ని నుంజారు చేసినా ఆ ప్రాజక్టు నిర్మాణానికి కేంద్రము వస్తువన్నా ప్రయోజనము లేదు.

పంద ఏళ్లుగా ఒరిస్సాతో తగాదా వున్న వంశధారతగవు పరిష్కారమైనా, కొట్టబడ్డ రిజర్వాయరు నిర్మాణానికి ఉభయ ప్రభుత్వాలు కేంద్రజల విద్యుత్ మండలికి వ్రాసినా ఆ ప్రాజక్టు సమూనాలు ఇంకా తయారుకాలేదు గనుక రెండవ ప్రణాళికలో నిర్మాణానికి కొంత జాగుకావచ్చునని కేంద్రము భావిస్తోందట. వంశధారప్రాజక్టుపని వెంటనే ప్రారంభము కాకపోతే ఆ ప్రాంతాల ప్రజలు తృప్తిపడరు.

మైసూరు అభ్యంతరం

పోచంపాడు ప్రాజక్టుకు డబ్బు ఎక్కడనుంచి వస్తుందనే ప్రశ్నను ప్రణాళికా సంఘంవారు అడుగుతున్నారు. అంతేగాక యత్కించిత్ సంబంధమువున్న బొంబాయి ప్రభుత్వమేగాక ఎల్లాంటి సంబంధము లేని మైసూరు ప్రభుత్వము గూడా పోచంపాడు ప్రాజక్టు కట్టరాదని ఆక్షేపణను కేంద్రానికి తెలిపిందంటే అంతకన్న ఆశ్చర్యమైన వార్త మరొకటివుండదు. వాస్తవానికి గోదావరిపై పోచంపాడు ప్రాజక్టు నిర్మాణానికి

4 వ పేజీ చూడుడు)

ప్రణాళికా సప్తాహోత్సవ సందర్భంలో హైదరాబాదులోని యువతీ మండలిలో ప్రత్యేక వైజ్ఞానిక ప్రదర్శనం జరిగింది. నృత్యంచేసిన ఒక బాలికను ముద్దాడుతున్న గవర్నర్ శ్రీ శరార్.

పాఠశాలల్లోని వైద్యే సిబ్బంది

పిల్లలకు ప్రత్యేక దుస్తులు

రు.200లోపు ఉద్యోగులకు ఉచితంగా సప్లై

న్యూఢిల్లీ, జులై 18: రైల్వే ప్రాథమిక పాఠశాలల్లో చదువుకునే రైల్వే ఉద్యోగుల పిల్లలంతా 40 వేల మందికిపైగా పాఠశాలలు తెరచినప్పటి నుండి ఒకరకపు దుస్తులు ధరించవలసి వుంటుందని తెలిసింది.

రు. 200 ల లోపుగా జీతాలు తీసుకొనే రైల్వే ఉద్యోగుల పిల్లలకు ఈ దుస్తులు రైల్వే అధికారసంస్థలు ఉచితంగా యిస్తవి. తక్కిన ఉద్యోగుల పిల్లలకు ఈ దుస్తులను వాటికయిన ఖర్చుకే యిస్తారు.

ప్రతిఒక్కరికీ 8 జతల దుస్తులు, తలికొలం ప్రత్యేక దుస్తులు ప్రతి సంవత్సరం యివ్వబడుతాయి. ఈ పథకంక్రింద రైల్వేశాఖకు సంవత్సరానికి రు. 10 లక్షలు ఖర్చుగావచ్చును.

పరిశోధనలలోనే రైల్వే ఉద్యోగుల పిల్లలమధ్య ఏకత్వ, సంఘీభావాలను పెంపొందించేందుకు ఒకరకపు దుస్తులు ధరించవలెనని నియమించడమైందని వేదు ఢిల్లీలో వివరించారు.

విద్యార్థులు ముంజేతివరకు చేతులు కప్పే చొక్కాలు, నీలపు నిక్కర్లు, విద్యార్థినులు తెల్లటి జాకెట్లు, నీలపు పావడాలుధరించి పాఠశాలకు వస్తారు.

రైల్వే ఉద్యోగుల కుటుంబాలకు ఆదాయ ముంజేటట్లుగా ఈ గుడ్డలు కుట్టేపని రైల్వే చేతిపనుల కేంద్రాలకు అప్పచెపుతారు.

జీవనోపాధికై వచ్చిన పాకిస్థానీలు

అమృతసర్, జులై 18: పాకిస్థానికు సంబంధించిన ఇరుపుర మహమ్మదీయులు సరిహద్దులను అతిక్రమించి భారతదేశంలో పాస్‌పోర్టు నిబంధనల నుల్లంఘించి ప్రవేశించుండగా పోరదనాలా సరిహద్దు పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన మహమ్మదీయులిద్దరూ జీవనోపాధి నన్వేషిస్తూ భారతదేశంలో ప్రవేశించామని పోలీసులకు చెప్పారు. అభ్యంతరకరమైన వేవీ వారివద్ద లభించలేదు.

దక్షిణ అమెరికా విదేశాంగ మంత్రుల సమావేశం

వాషింగ్టన్, జులై 19: అమెరికా ఖండపు ఐక్యతకు ఏర్పడ్డ ప్రయత్నాలను గురించి చర్చించేనిమిత్తం దక్షిణ అమెరికా విదేశాంగ మంత్రుల సమావేశం ఒకటి ఏర్పాటు చేయాలన్న పెరూ నియా ప్రతిపాదనకు క్యూబా వోటు చేస్తుందని దక్షిణ అమెరికా రాజ్యాల మండలి సమావేశంలో తెలియవచ్చింది.

అమెరికా సమర్పిస్తున్న పెరూనియన్ తీర్మానంపై మండలి వోటుచేయవలసిఉంది.

కాంగోలో బెల్జియం సేనల దురాక్రమణకు ఫ్రాన్స్ ముద్దతు

రష్యా బెదరింపులకు గట్టి జవాబు చెప్పాలని అమెరికాకు డిగాల్ లేఖ

సోవియట్ జోక్యానికి సమితి వైముఖ్యం

పారిస్, జులై 19: కాంగోలో శాంతిస్థాపనకు సాయుధ దళాలను విడుదలచేయగలనని సోవియట్ యూనియన్ పదే పదే చేస్తున్న బెదరింపులకు మరింత తీవ్రమైన సమాధానం చెప్పవలసిందని అమెరికా ప్రభుత్వాన్ని ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ కోరినట్లు అభిజ్ఞవర్గాలు నిన్న పేర్కొనగల్లడించినవి.

మంగళవారంనాడు బెల్జియన్ దళాలను సమితిసేనలు కాంగోనుంచి వెళ్లగొట్టకపోతే తాను సోవియట్ సహాయం కోరవలసి వుంటుందని ప్రధాని శ్రీ లుముంబా చేసిన సూచనను సమితి సహాయ ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హమర్‌షోల్డ్ త్రోసిపుచ్చారు. కాంగో సెనెట్ కూడా రష్యా జోక్యం పట్ల విముఖత చూపింది.

300 టన్నుల ఆయుధాలతోను, మందుగుండుతోను పోలిష్ నౌక ఒకటి కాంగోరేవు మాటోడి చేరినట్లు బెల్జియమ్ రేడియో ప్రకటించగా ఒకవేళ అది నిజమయితే సమితిసేనల అజమాయిషీలో దానిని వుంచగలమని శ్రీ బంచ్ విశదం చేసినట్లు తెలుస్తున్నది.

కాంగోలో పరిస్థితిపై చర్చకు భద్రతామండలి బుధవారంనాడుసమావేశమౌతున్నది.

సేనాధిపతి వివరణ

కాంగోలోని సమితిదళాల సర్వాధినేతగా జనరల్ కర్టిస్ నియమితుడైనాడు. [illegible] "పద్మరిక" ప్రకారం బెల్జియన్ దళాలను తిరిగి వెళ్లమనడానికి తగినంత స్థైర్యం సమితికి లేదని ఆయన స్పష్టపరిచారు.

బెల్జియన్ దళాలు 12 గంటలలోగా కాంగో గడ్డపదాటవలసినవి కాంగో పార్లమెంటు విధించిన పథకాన్ని బెల్జియం పాత నిల్లలో తీర్మానించింది.

కాంగోపట్ల అమెరికా నౌకా యానాలు

అమెరికా పెద్ద నౌక ఒకటి కాంగోనదీ గవ్వారంవద్ద లంగరు వేయబడివుందని, దానినుంచి విమానాలు కాంగోపైపు వెడుతున్నవని మాస్కో రేడియో నిన్న ప్రకటించింది.

పాలిస్బరీలో (దక్షిణ రొడీషియా) ఫెడరల్ ప్రధాని సర్ రాయ్ వెలన్స్కీ నిన్న ఒక ప్రకటన చేస్తూ కాంగోనుంచి విడిపోయిన కటంగా సైనిక సహాయానికి చేసిన అభ్యర్థనను సులభంగా త్రోసిపుచ్చుతామని అన్నారు.

దీనివల్ల కాంగోలో పరిస్థితి తీవ్రమైనట్లు బెల్జియమ్ ప్రధాని శ్రీ వాన్‌డెన్ బ్రాన్సెలీన్ లో ప్రకటించారు.

అటాంటికోనుంచి యుద్ధ వృత్తాంతం

కాంగో ప్రజలు ఈ ద్వేషాన్ని అరికట్టవలసి అట్లాంటిక్ సముద్ర వ్యవస్థ వినియోగింపబడుతున్నదని ఐక్యరాజ్యసమితిలోని సెనెగాల్ వాకీయా ప్రతినిధివర్గం ఒక నివేదికను ఇతర దేశాల వారికి అందజేశారు.

కాంగో వ్యవహారాలలో జోక్యానికి గురిపడిన బెల్జియమ్ పైన్యాలు అట్లాంటిక్ రాజ్యాల విమానవాహకాల నుంచి యుద్ధసామగ్రి పట్టుకుని బయలుదేరినట్లు అందులో కలదు.

కాంగో విషయంలో రష్యా చెప్పిన పలుకు అమెరికా గట్టిసమాధాన మివ్వవలెనని ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ భావిస్తున్న సంగతిని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ హెర్టర్ వెంటనే తెలుపవలసిందని వాషింగ్టన్‌లోని ఫ్రెంచి రాయబారి ఆదేశించబడినారు.

రష్యా అట్టి హెచ్చరికలు చేస్తున్నా

(4 వ పేజీ చూడుడు)

భూమ్యాకాశాలలో అణుయుద్ధ ప్రభావం

యు-2 విమాన విహారాలపల అమూల్య సమాచార సేకరణ: అమెరికా వెల్లడి

వాషింగ్టన్, జులై 18: అణుశక్తి అయుధాల యుద్ధం గనుక వస్తే, ప్రపంచం మీద తీవ్రమీద అణుబాంబులతో పతనం ఎంతగా ఉండేదీ తెలుపైన శాస్త్రీయ సమాచారం యు. 2. విమాన విహార పరిశోధనలవల్ల తెలిసిందని గత రాత్రి అమెరికా రక్షణ శాఖవారు ప్రకటించారు.

అణుశక్తి ప్రయోగాలవల్ల వెలువడే మృత్యుధూళి అంతరిక్షంలోని స్ట్రాటోస్ఫియర్‌లో ఏ విధంగా వ్యాపించి ఏ పరిణామాలను సృష్టిస్తుందో కూడా యీ పరిశోధనలవల్ల కనుగొనబడింది.

ఈ పరిశోధనలు చేస్తున్న యు. 2. విమానాలలో ఒకదానిని మే 1వ తేదీన రష్యా కూల్చివేయటం జరిగింది. ఆ తరువాత రష్యా అంతరిక్షంలో ప్రయోగాలు జరుపటం అమెరికా మానుకుంది. ఈ పరిశోధనలు జయప్రదం కావటానికి తమ అంతరిక్షాలలో యు. 2. విమానాల విహారించనిచ్చిన బ్రెజిల్, చెనిజాలా, బోలీవియా, పెరుగ్వే దేశాలకు యీ ప్రకటనలో కృతజ్ఞత తెల్లడించబడినది.

"అనవసరం - ఈ మొక్కలు కొనకు; దండగ. మా తోట మాలితో చెప్పి ఆఫీసు వరండాలో పెట్టివుంచిన పూల మొక్కల కుండీలే కొన్ని ఇంటికి తెప్పించి పేస్తా."

రష్యా నౌకలపై కెనడా విమానాలు ఎగురవు

హోవార్డ్‌గ్రీన్ ప్రకటన

ఒట్టావా, జులై 18: ఉత్తరఅట్లాంటిక్ సముద్రంలోని సోవియట్ నౌకలపై విహరించవద్దని కెనడా ప్రభుత్వం తమ విమానదళానికి సంబంధించిన పైమానికులకు ఆదేశించిందని కెనడా విదేశీ వ్యవహారాలమంత్రి హోవార్డ్‌గ్రీన్ నేడు వెల్లడించారు. సోవియట్ రాయబారి కార్యాలయం కోరికమీద యీవిధంగా ఆదేశించటం జరిగిందనీ, సోవియట్ రష్యా తన అధ్యర్థనలో గతంలో జరిగిన అలాంటి నాలుగుసందర్భాలను పేర్కొన్నదినికూడా ఆయన కామన్సు సభవారికి తెలియచేశారు.

పనామా త్రాగండి
Panama
20
CIGARETTES
ఇవి చివరి
దమ్ము వరకూ మంచివి



ఆంధ్ర రాజధానిలో ప్రణాళికా సప్తాహసందర్భంలో పెద్దఊరేగింపు చార్‌ఘార్ వద్దనుంచి బయలుదేరినప్పటి దృశ్యం.

ప్రకటన

సంతకపు నిర్మాణానికి టెండరు నోటీసు

జుంచ్చిరెడ్డిపాలెం పంచాయతీ

ఈ దిగువ కేటుబర్చిన పనికి సీల్డు టెండర్లు 29-7-60 తేదీన శుక్రవారము సా-14 గంటల లోగా పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును.

"పనులేమీ పెట్టకుండనిర్మాణము." ఎస్టిమేటు మొత్తం రు. 17000/- కాంటాక్టు రు. 500/- వితరములను పంచాయతీ ఆఫీసులో పనిచేయు కాలములు తెల్పుకొనవచ్చును. ఎస్. రామకృష్ణారెడ్డి, ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు. జుంచ్చిరెడ్డిపాలెం. నెల్లూరుజిల్లా.

నూజివీడు పంచాయతీ

టెండరు నోటీసు

ఈ దిగువపానిని చక్కబరుచేయు నిమిత్తము సీలు చేసిన కవర్లలో టెండర్లు 25-7-60 సాయంత్రము 4 గంటలకు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసు గారిచే తీసుకొనబడును. పదరు టెండర్లు అదే తేది 4-30 లకు టెండరు దారుల యెదుటగాని, వారి ఏజెంట్ల యెదుటగాని తెరువబడును. అందుకు సంబంధించిన షరతులు యితర వివరములు పంచాయతీ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

వివరములు	డిపాజిట్టు
1. 1960-61 సంవత్సరమునకు స్ట్రీటులకు లైట్లు వేసి వెలిగించుట.	రు 50/-
2. ఇనుపగిళ్లలు 25, కొయ్య గిళ్లలు 25 చక్కబరుచుట	రు 20/-

తులం తపంజయరావు, పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు, నూజివీడు, 11-7-60.

విజయవాడ మునిసిపాలిటీ

ప్రకటన

విజయవాడ మునిసిపాలిటీకి సంబంధించిన మూడవ ఫారము 22, 27 నెంబర్లు గల స్థానములలో కి 1-8-1960 నుండి కి 31-8-61 అగాగ 8 నెలలు మాత్రం పనిచేయు పై నెంబర్లలో గడ్డి కోసుకొనుట కొరకు కి 29-7-1960 తేదీన మునిసిపల్ ఆఫీసులో సాయంత్రం 4 గంటలకు బహిరంగముగా మునిసిపల్ కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు గారిచే వేలము చేయబడును. పాట పాడదలచిన వారు రు 100/- డిపాజిట్టు చెల్లించి పాటలో పాల్గొనవలయును.

1960-61 వ సంవత్సరము పోటికి శేషగిరిలోని సామాన్య మరియు ప్రత్యేక పనులు ఇందులకు వర్తించును.

(సం) అజిత్ సింగ్, కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు. విజయవాడ మునిసిపల్ ఆఫీసు, విజయవాడ.

ఫిలింస్ డివిజన్, బొంబాయి.

ఫిలింస్ డివిజన్‌లో కాంట్రాక్టరుగా పెండు అప్రెంటిసు ఎడిటర్ల ఉద్యోగాలలో పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుతున్నవి. వేతనం: రు. 100-5-120 ఎ-180 మరియు యితర అలవెన్సులు యివ్వబడును. (వేతన స్కేలు మార్పు కంటే అవకాశం గలదు). అర్హతలు: ముఖ్యమైనవి: (i) మెట్రిక్యులేషన్ లేక గ్రేడ్ మూనిపర్యిటీనుండి సమాన పరీక్ష కావాలి. (ii) కనీసం 8 నెలల అండ్ కావలసు చలనచిత్రముల మొంటేజీలతోనైనను అనుభవము పొందగలెడు. వయోపరిమితి: 25 యేండ్లు పిచ్చాళ్లు పనులు, పెద్దాళ్లు తెలుగు, కాంటినీటులకు, మూడో సెనియోర్టీగలవారు యువ్వదగినవారు వరకు వయోపరిమితి పొడిగింపబడును.

ఈ ఉద్యోగములకు పెద్దాళ్లు తెలుగు అభ్యర్థులకు కోరబడుచున్నవి. కానీ తగిన అర్హతలుగల దరఖాస్తుదారులు కానట్లయితే ఈ ఉద్యోగములకు రీజర్వు చేయబడినవిగా భావించబడును. అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో బొంబాయికి ఇంటర్వ్యూకు స్వల్పకాలపరిధిలో హాజరు కావలెను. కేంద్రప్రభుత్వములోగాని, లేక రాష్ట్ర ప్రభుత్వములోగాని పనిచేయు అభ్యర్థులు, లేక నామినీగవర్నమెంటు ఉద్యోగములు తమ దరఖాస్తులను తమపై అధికారుల ద్వారా పంపవలెను. ప్రైవేటు సంగతులో పనిచేయువారు తమదరఖాస్తులను నేరుగా పంపవచ్చును. తమ ప్రస్తుత పేర్లను తమపై నమోదుచేయుచుండి ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో నిజిష్టరు చేయించుకొనవలెను కాని అట్టివారి పేర్లను ఈ ఆఫీసుకు పంపుచేయరాదు. పూర్తిగా నిరుద్యోగులు తమ దరఖాస్తులను పంపినందున, అలా చేయుట తీసివేయబడును.

దరఖాస్తులో అభ్యర్థి పూర్తి పేరు, అడ్రసులను గ్రామ, యింటి నెంబరు (లేదా గీత గీయవలెను) పుట్టినతేదీ, విద్యార్హతలు, అనుభవము, పెద్దాళ్లు తెలుగు/పెద్దాళ్లు తెలుగులో టైపు పరీక్షలు చెందినదియు వగైరా వివరములు తెలుపుతూ, ముందుగా అవసరమైన సర్టిఫికేట్లును, రోజువారీ వేతనములు గానీ జీతాలతో కంట్రోలర్ ఆఫ్ ఫిలింస్ డివిజన్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఇన్‌ఫార్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్, 24 పెడ్డర్ రోడ్, బొంబాయి-26 వారికి 30-7-60 తేదీలోగా చేరేటట్లు పంపవలెను. కవరుపై "అసిస్టెంటు ఎడిటరు ఉద్యోగమునకు దరఖాస్తు" అని వ్రాయవలెను. అసంపూర్తిగానున్న దరఖాస్తులు, గడువు దాటి దాఖలైన దరఖాస్తులు ఆలోచింపబడవు. DA-686(4)/60

క్రీడారంగం

ఒలింపిక్ జట్టుపై మైసూర్ విజయం

బెంగుళూరు హాకీ పోటీలో క్రిస్టీ ప్రతిభ: 2-1 గోలులు

బెంగుళూరు, జూలై 18: 1928 నుంచి వున్న ప్రపంచం ఒలింపిక్ హాకీ ఛాంపియన్ షిప్‌ను నిలబెట్టు కొనేందుకై రోమ్‌కు వెళ్ళనున్న భారత ఒలింపిక్ హాకీజట్టుకూ, మైసూర్ రాష్ట్రజట్టుకూ నేడిక్కడ సెల్లినస్ పోలీస్ గ్రౌండ్‌లో పోటీ జరుగగా మైసూర్ జట్టు 2-గోలులతో గెలుపొందింది.

మైసూర్ గోల్‌కీపర్ క్రిస్టీ అత్యంత ప్రతిభావంతంగా ఆడినారు.

10 మంది గల ప్రేక్షకుల సమక్షంలో జరిగిన ఈపోటీ ఫలితం జట్టు భారత ఒలింపిక్ జట్టు బలహీనమైనదని త్రోసివేయ వీలులేదు. మధ్యాహ్నం నుంచి వర్షం పడినందున నేలతడిసి జారి భారత ఆటగాళ్ళను చాలా ఇబ్బంది కలిగించింది. స్థానికులకు అది అలవాటయిపోయింది. భారత ఆటగాళ్లు జారుడు స్థలానికి అలవాటుపడి తెప్పరిల్లేసరికి పోటీకాలం కాస్తా జారిపోయింది.

పోటీ మొదటిభాగంలో మైసూర్ సెంటర్ ఫార్వర్డ్ అంథోనికి గాయం తగలగా ఆయనను ఆటలకు తీసుకొని వెళ్ళారు. కొన్ని నిమిషాల ఆనంతరం ఆయన ఆటకు తిరిగివచ్చారు.

రెండుజట్ల ఆటగాళ్ళ పేర్లిమి: మైసూర్: క్రిస్టీ, ఆర్యుగం, మోహన్, రాయప్పన్, దాస్, కిష్టప్ప, కిరణ్ భాస్కరన్, త్యాగరాజన్, ఆంథోనీ, దావూద్, కలాల్దీన్.

భారత ఒలింపిక్ జట్టు: లక్ష్మణన్, రాంతారాజ్, జగన్‌లాల్ శర్మ, కార్డోజా, ఆంటోనీ, సెంథిల్, పాటిల్, పీటర్, జుంగిపాల్, ఉద్దమ్ సింగ్, శోలా.

బెంగుళూరు కార్పొరేషన్ మేయరు, పోటీ ఆనంతరం, భారత ఒలింపిక్ జట్టుకు పౌరసన్మానం చేసింది.

మేయర్ శ్రీమతి ఇందిరమ్మ ప్రసంగిస్తూ భారత జట్టు ఈసారికూడా హాకీ ఛాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకొనగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

మద్రాసులో పోటీ

20 వ తేదీన మద్రాసులో చెన్నరాష్ట్రం, భారత ఒలింపిక్ జట్టుకు పోటీ జరుగనుంది.

కృష్ణన్, బుడింగ్ ఓటమి

ఫైనల్సులో ఆస్ట్రేలియనుల విజయం

హాంబర్గ్ (పశ్చిమ జర్మనీ), జూలై 18: నేడిక్కడ అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటులో డబుల్స్ ఫైనలులో కృష్ణన్ (భారత్), బుడింగ్ లను (పశ్చిమ జర్మనీ) పుడ్‌కా, ఎమర్సన్‌లు (ఆస్ట్రేలియా) (6-6, 6-1, 6-4 గేములతో ఓడించారు.

మ్రీల సింగిల్స్ పోటీలో బింబు లన్ ఛాంపియన్ కు మారి ఈ స్టర్ బ్యూనో (బ్రాజిల్) జర్మనీ ఆటకత్తె శ్రీమతి ఇ. బుడింగ్ పై 6-1, 6-1 గేములతో విజయ మొందింది.

పురుషుల సింగిల్స్ ఫైనలులో శ్రీ డబ్ల్యు పుడ్‌కా (అమెరికా) శ్రీ పి. లతో ఓడించారు.

డేవిస్‌కప్ పోటీలు

అమెరికా న్యూజిలాండ్‌ల గెలుపు

క్విన్సీ, జూలై 18: నిన్న నిక్కడ జరిగిన డేవిస్‌కప్ టెన్నిస్ అమెరికా మండలం మొదటి రౌండ్ పోటీలో అమెరికా కనడాను 50 మ్యాచిలతో ఓడించి వేసింది.

రెండవ రౌండు పోటీ అమెరికా, మెక్సికోలకు మెక్సికో సిటీలో ఆగస్టు ఆరవతేదీ నుంచి జరుగుతుంది.

ఇదే మండలంలో పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో (ట్రినిడాడ్) న్యూజిలాండ్, వెస్ట్ ఇండీస్‌లకు జరిగిన మ్యాచీలో న్యూజిలాండ్ 3-0 మ్యాచీలలో ఆధిపత్యం సాధించింది. మిగిలిన రెండు మ్యాచీలలో న్యూజిలాండ్ ఒకచోట ఓడిపోయినా మూడు మ్యాచీలలో గెలుచుకొని వున్నందుకుల్ల అంతిమ విజయం న్యూజిలాండ్ దే అవుతుంది.

సంగ్రహ వార్తలు

ఆస్ట్రేలియా టెస్ట్ ఫాస్ట్ బౌలర్ శ్రీ మెకిఫ్ మెల్బోర్న్‌లో 18 వ తేదీన ఒక ప్రకటనచేస్తూ "త్రోయింగ్"పై కొత్తనిర్వచనమిచ్చి వున్నప్పటికీ తన బౌలింగ్ రీతిని మార్చుకోవడం లేదన్నారు. తనుబంతి "త్రో" చెయ్యలేదని, ఐదుజోటలలో తన బౌలింగ్ రీతికి ఎవ్వరూ ఆక్షేపణ తెల్పలేదని, అందుచేత తనవిధానాన్ని మార్చుకోవలసిన అగత్యం లేదని ఆయన అన్నారు.

చెన్నపురి ఆంధ్రమహాసభ నిర్వహిస్తున్న బ్రహ్మానందం స్మారకబాల్ బాడ్మింటన్ పోటీలలో 18 వ తేదీన "జి" తరగతి వారి పోటీలో ప్రసాద్ పైన్స్, కిల్పాక్ ఎ క్లబ్ జి ఎస్‌ని డబుల్సు 29-20; 29-20 పాయింట్లతోను, రహీంతుల్లా పైన్స్, స్ప్రింగ్ బూస్ బాడ్మింటన్ క్లబ్‌ను 18-29, 29-18, 29-20 పాయింట్లతోను ఓడించి వేశారు.

ఏలూరులో ఈనెల 10 వ తేదీన ప్రణాళికా ప్రచార సప్తాహానికి ప్రారంభోత్సవం జరుపుతున్న పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టర్ శ్రీ జె. ఎం. జుల్ఫార్‌ఖాన్, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపిరాజు, భారత్ సేవక్ సమాజ్ ప్రాంతీయ వ్యవహర్త శ్రీ మాగంటి బాపిరాజు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ సి. హెచ్. వెంకట్రామయ్య గారలను చిత్రంలో చూడవచ్చు.

డెర్బీలో భూకంపం

కోబె జూలై 18: "డెర్బీ" నగరంలో నేటి ఉదయం మూడుమార్లు భూకంపం సంభవించింది. ఈ నగరంలో 60 వేలమంది నివసిస్తున్నారు. కోబెకు వాయవ్యంగా 100 కిలో మీటర్లలో ఈ నగరమున్నది.

భయపడి పోయిన చాలామంది పార్కులోకి, బయటికి పరిగెత్తారు. భూకంపపల్ల ఇండ్ల కిటికీలు పెంటో పీటర్ చర్చిపైన ఉన్న సిలువ కిందపడి పోయాయి. కాని ఎవ్వరికీ అపాయము సంభవించలేదని తెలుస్తున్నది.

పంజాబీ సుబా వ్యతిరేక సప్తాహం

కాంగ్రెసుసంఘాల సంయుక్త సమావేశ తీర్మానం

చండీగఢ్, జూలై 18:—జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు, పంజాబు కాంగ్రెసు శాసన సభ్యులు సంయుక్తంగా సమావేశమై పంజాబీ సుబాకు వ్యతిరేకంగా జూలై 22 నుండి ఆగస్టు 2 వరకు సప్తాహం జరుప నిశ్చయించారు.

పంజాబీ సుబాను కోరుతున్న మతాతీతమైన కోరికను ఖండిస్తూ ఈ సమావేశం తీర్మానించింది. ఇదివరకే విధిజారీపబడిన పంజాబు, రాష్ట్రాన్ని మరలా విభజిస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని హిందువులు నిస్సహాయులు కావలసి వస్తుందని సూచనా తీర్మానంలో పేర్కొన్నారు.

పంజాబీ సుబా ఉద్యమానికై పవిత్ర మైన నిస్సహాయులను ఉపయోగించవద్దని, జాతీయ విరుద్ధమైన ఈ పంజాబీ సుబా ఉద్యమాన్ని ఎదుర్కొనలేకపోతే జాతీయవాదులందరినీ ఈ తీర్మానంలో కోరారు.

పంజాబ్ మంత్రులపై నేరారోపణలు

కాంగ్రెసు నుండి పడిపోయిన వారి ప్రయత్నం

చండీఘర్, జూలై 17: "కాంగ్రెసు నుండి విడివచ్చిన సభ్యులు కొంతమంది పంజాబుమంత్రులపై 'నేరారోపణలు' తయారుచేస్తున్నారు అని శ్రీ ప్రబోధ చంద్ర నేడు పత్రికావిలేఖరులకు చెప్పారు. శ్రీ ప్రబోధచంద్ర విడివచ్చిన కాంగ్రెసు నాయకుడు. విధానాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నియమించే సంఘానికి ఈ నేరారోపణ పత్రం అందజేయబడుతుందని శ్రీ ప్రబోధ చంద్ర అన్నారు.

పంజాబ్ గవర్నర్ శ్రీ గాడ్గిల్ అధ్యక్షతన ఏర్పడిన 26 మంది సభ్యులంగల భాషాసంఘంపై భాషాపరమైన పరిష్కారాన్ని వదలవలెనని శ్రీ చంద్ర చెప్పారు.

కైలాస్, మానసరోవర్ లకు భారత యాత్రికులు

అల్మోరా, జూలై 18:—కట్టుబడి టికెట్లలోని కైలాస్, మానసరోవర్ లకు జయలుదేరిన భారత్ యాత్రికుల జట్టు నాగేశ్వర్ చేరింది. నాగేశ్వర్ ఇక్కడికి 56 మైళ్ళు. 5 నుండి 7 వరకు ఇంకొక జట్టు ఈ జట్టుకు కాపలాగా వెళ్ళుతుంటుంది. నాగేశ్వర్ కు కాలినడక 14 మైళ్ళు.

కట్టుబడి టికెట్లలోని కైలాస్, మానసరోవర్ లకు వెళ్ళుచున్న 'లిమిటెడ్' కనుక సంఖ్య ఒక యాత్రికుడు మరణించగా తిరిగి వచ్చినట్లు ఉత్తరప్రదేశ్-టిబెట్ సరిహద్దు వార్తలు తెల్పుతున్నాయి.

500 చైనీయుల విడుదల

తాయ్ ప్రధాని ఉత్తర్వు

బాంగ్‌కాక్, జూలై 18: తాయ్ చట్టాలు ఉల్లంఘించినందుకు గత కొద్ది సంవత్సరాలుగా నిర్బంధంలో ఉన్న సుమారు 500 మంది చైనీయులను స్వదేశానికి పంపివేయవలసిందిగా ప్రధానమంత్రి శ్రీ సర్ తనాపట్ ఆదేశించారు.

వెంట రానన్న భార్య హత్య: భర్త ఆత్మహత్యాప్రయత్నం

పెన్నాడ గ్రామంలో సంఘటన

భీమవరం, జూలై 16: ఇక్కడికి 12 మైళ్ళదూరంలో వున్న పెన్నాడకు చెందిన పుట్టినవారి వాస్తవ్యుడు తడివాసుల వెంకటేశ్వర్లు (వయస్సు 120) ఆనే వానిని భార్య, ఆత్మహత్యా ప్రయత్నపు ఆరోపణలతో పోలీసులు అరెస్టుచేశారు. ఈ సంఘటన వివరాలు సంగ్రహంగా ఇవి:

ఈ వెంకటేశ్వర్లు తన భార్యను ప్రసవం కోసం ఇక్కడకు పాలకు మైళ్ళదూరంలో వున్న పెన్నాడకు పంపించాడు. పోమవారం రాత్రి అతను ఆ గ్రామం వెళ్లి తన భార్యను తనవెంట గ్రామానికి రమ్మన్నాడు. కాని ఆమె ఈ శుక్రవారే ప్రసవించినందున అలా రాలేనని చెప్పగా, అతను కోపగించి ఆమెను కడుపులోపొడిచి, తానుకూడా పొడుచుకున్నాడు. ఇద్దరినీ వెంటనే స్థానిక వైద్యశాలకు అనుపత్రికి చేర్చారు. వెంకటేశ్వర్లుస్థితి మెరుగు పడుతున్నది కాని అతనిభార్య నిన్నటి గాయాలవల్ల మరణించింది. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు. (స్వ. వి.)

తాలూకా కాంగ్రెసు కొత్త కార్యవర్గాలు

విశాఖపట్టణం జిల్లాలో

విశాఖపట్టణం, జూలై 15: విశాఖపట్టణం తాలూకా కాంగ్రెసు అధ్యక్షులుగా కట్టమూరి రామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

తోడేరపల్లి తాలూకా కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ పద్మాల గోపాలధూపతి దేవవర్మ పోటీ లేకుండా ఎన్నికైనారు.

పాయకరపుపేట కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ అప్పాధ్యుల అప్పారావు ఎన్నికైనారు.

పాలేటి తాలూకా కాంగ్రెసు సంఘానికి కింతిపాడు కార్యవర్గ సభ్యులుగా నియమితులైనారు. శ్రీయుతులు వడ్డి విశ్వనాథరావు, రఘుమణి పాణిగ్రాహి, సూరిల చంద్రయ్యనాయుడు, చూడమణి పాదరి, జంగాల భీమయ్య, మల్లా వెంకటరమణ, కొట్టి విశ్వనాథం టి. కృష్ణదేవరాయలు, పి. వల్లభరాయుడు పెడలం సీతారామయ్య, పేట వల్లభరావు, బుద్ధవరపు కాశి, వెంకయ్యనాయుడు ప్రేమానంద పాణిగ్రాహి, భూదేవు చంద్రమణిరెడ్డి, మడిపి రామారావు, గొనప జగన్నాథనాయకులు, పంచరపు అప్పన్న, జనార్దన దొరై, జి. రామకృష్ణ, మల్లా అప్పలస్వామి, పాండవ జగన్నాయకులుగార్లు.

యార్లగడ్డ రామనాథ బాబు మృతికి సంతాపం

పామర్రు, జూలై 14: కారంచేడు వాస్తవ్యులు శ్రీ యార్లగడ్డ రామనాథ బాబు మరణానికి విచారం వ్యక్తపరచుచూ స్థానిక సంస్కృత కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు సమావేశమై సంతాప తీర్మానంచేశారు. ఈరోజు పాఠశాలకు సెలవు ప్రకటించారు.

విడుదలైన పి. డి. ఎక్స్. కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతాప సభ జరిపారు. శ్రీ రామనాథ బాబు శ్రీకాకుళం, విశాఖపట్టణం గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో చేసిన విద్యాదానాలను ప్రకటించారు.

పర్చూరు శ్రీ పామర్రు పాటి బుచ్చిబాబునాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ గోగినేని శ్రీనివాసరాయణ ప్రారంభించారు. ఈరోజు కళాశాలకు సెలవు చేశారు.

కాపట్ల వ్యవసాయకళాశాల విద్యార్థి సంఘంవారు ప్రిన్సిపాల్ పి. రామారావు అధ్యక్షతన సమావేశమై సంతాపసభ జరిపారు. డాక్టర్ అప్పలనాయుడు ప్రభృతులు శ్రీ రామనాథబాబు వదాన్యతను గురించి ప్రసంగించారు.

చీరాల ఖాదీగ్రామోద్యోగ కమీషన్ ఉత్పత్తికేంద్ర కార్యాలయంలో కూడా సంతాపసభ జరిపారు.

కాంగ్రెస్ సంఘాలు

అనంతపురం జిల్లా

ఉరవకొండ తాలూకా కాంగ్రెసు సంఘానికి శ్రీ కోంపల్లి వెంకటరమణప్ప అధ్యక్షులుగానూ, శ్రీయుతులు పి. బిరూపాక్షి రెడ్డి, కాటాటి కొండయ్యగార్లు ఉపాధ్యక్షులుగానూ, శ్రీ యం. సి. పద్మసింహులు ప్రధాన కార్యదర్శిగానూ, శ్రీయుతులు ఎస్. మునిరాజు, కురువపాటి కోనన్నగార్లు సంయుక్త కార్యదర్శులుగానూ ఎన్నికైనారు. శ్రీయుతులు సందా నారాయణప్ప, అక్కి నాల నన్నయ్య, యస్. ఆంజనేయులు, బంగారురామిరెడ్డి, కుద్దపల్ల పాపన్న, చిట్టా వెంకటస్వామి, పి. సి. ముగ్గప్ప, కరుబందరెడ్డి, దుల్లరెడ్డి, వెంకలపాటి పక్కీరప్ప, పేరిగొండతిప్పు, లింగగ్గు గౌడు, కె. బి. పన్నూరప్ప, ఆర్. బసన్న గౌడుగార్లు ఎన్నికైనారు. శ్రీయుతులు జి. మీరాసాహెబ్ సాయి, మాణిక్యం సుంకప్ప, జి. ఓబలేసప్ప గార్లు-ఆప్షు చేసుకోబడారు.

పుట్టపర్తి కాంగ్రెసు సంఘం అధ్యక్షులుగా శ్రీ యల్. యం. సంజీవప్ప, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు జి. యిరాపాబు, కరూరు ఎర్రిప్ప, సి. యట్టిపీరూరప్ప ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి. పుల్లా బొజ్జన్న, సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు వి. నారాయణప్ప సి. కట్లు. కోశాధిపతిగా బిడి హుసేన్ సాబుగార్లు ఎన్నికైనారు. 14 మందితో కార్యవర్గం నిర్పడింది.

కదిరి తాలూకా కాంగ్రెసు సంఘం అధ్యక్షులుగా శ్రీ కె. రామచంద్రారెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ వి. గోవిందరాజులునాయుడు, కార్యదర్శిగా శ్రీ జి. శేషయ్య, సహాయ కార్యదర్శులుగా శ్రీ బి. వి. హనుమంతరెడ్డి, శ్రీ చేవూరి కుప్పురామలింగెట్టి ఎన్నికైనారు.

గుడివాడ - ఏలూరు

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ పడ్డ పట్ల సింహాద్రి అప్పారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ సంకోపట్ల చిన్నయ్య, కార్యదర్శిగా శ్రీ ఉంచి శేషి బలరామయ్య, శ్రీయుతులు కందుకూరి సత్యనారాయణ, లేళ్ళ వెంకట గంగరాజు, పులి సత్యనారాయణ, సూలు సుందరరామయ్యగార్లు సభ్యులుగా ఎన్నికైనారు.

గుడివాడ పట్టణ కాంగ్రెసు సంఘానికి కింతిపాడు కార్యవర్గ సభ్యులుగా శ్రీ కటూరి సత్యనారాయణరావు ఏర్పాటుచేశారు. శ్రీయుతులు వి. వి. ఆదినారాయణ, ఎస్. వి. యస్. ప్రసాదరావు (ఉపాధ్యక్షులు) సి. ఆర్. దాసు (కార్యదర్శి) సి. హెచ్. జగన్నాథరావు (సహాయ కార్యదర్శి) యస్. రామారావు, యు. వి. యస్. ప్రభాకరం, వి. పటుంబరావు, జి. బసవశాస్త్రి, కె. వి. భూషణరావు, జి. యస్. ఆర్. ఆంజనేయులు, వి. వెంకటేశ్వరరావు, రంగూన్ అబ్దుల్ రజాక్ కె. ప్రసాదరావు, శ్రీమతి మునుమూరి కర్తూరిదేవిగార్లు సభ్యులు.

ప్రయాణికుల, రవాణాదారుల సంఘం

రాజమండ్రి, జూలై 16: తూర్పు గోదావరిజిల్లా సమావేశం కర్నల్ డి. యస్. రాజు అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు తోట రామస్వామి, డాక్టర్ పి. వి. యస్. రాజు, పి. విశ్వనాథమూర్తి గార్లను కార్యవర్గంలో చేర్చుపన్నారు. మరుసటి ప్రత్యేక ఉపసంఘాలు ఏర్పరచారు. సంఘం అధ్యక్ష పదవికి శ్రీ పి. హి. జి. రాజారావుగారిని సూచించింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే మండలాన్ని యేర్పరచవలసినదిగా కోరుతూ ఒక తీర్మానము, అఖిలభారత ట్రాన్స్‌పోర్టు యాజర్స్ ఫెడరేషన్‌లో ఈ సంఘాన్ని చేర్చుటకు సరియైన తీర్మానము, గొల్లప్రోలు-పిఠాపురం రోడ్డుకు ఈ సంఘం ప్రభావ కార్యాలయం మార్చుటకు ఇంకొక తీర్మానం చేశారు.

తమిళనాడు రైల్వే ప్రాంతీయ పైపులైన్ కమిటీ సభ్యుడుగా తూర్పు గోదావరిజిల్లా కాకినాడ రైల్వే ప్రయాణికుల సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. కృష్ణమాచారి నామినేట్ అయినారు. ఈ సభ్యత్వం రెండు సంవత్సరాలు వుంటుంది. వారు చాలా కాలం నుంచి భారత రేవుకు సమాజ్ సభ్యులుగా వుంటున్నారు.

* * *

జిల్లాకోర్టు కార్యాలయము ప్రాంతి మేనేజరు శ్రీ వి. పి. శర్మ విజయవనరం ట్రాన్స్‌ఫరు అయిన సందర్భంలో కార్పొరేషన్ ఉద్యోగులు విందునేశారు. శ్రీ వి. యస్. ఆర్. శర్మ సుజ్ఞానవర్తనం సమర్పించారు. కొత్తమేనేజరు శ్రీ పి. ఎస్. మూర్తి స్వాగతమిచ్చారు. రాష్ట్ర శ్రీ వి.పి. శర్మ విందునమావేశం నిర్వాటు చేశారుకూడా. ప్రాంతి ఆఫీసులో ప్రత్యేకంగా సభ జరిగింది. పిల్లల ఆఫీసుల్లో కూడా విడిగా సభ్యావసభ ఏర్పాటు చేశారు.

స్థానిక పి. ఆర్. గవర్నమెంటు హైయ్యర్ సెకండరీస్కూలు ప్రధానోపాధ్యాయ పదవినుంచి శ్రీ సామురామ్మూర్తి విరమించారు. ప్రిన్సిపాల్ శ్రీ పి. రామం అధ్యక్షతను ఉపాధ్యాయులు పి. డి. కె. లు సభను జరిపారు. కొత్త ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. అవధానికి, రూగ్యమిక పాఠశాల కొత్త ప్రధానోపాధ్యాయులు శ్రీ పద్మిపర్తి సుబ్బారావుకు అభినందన సన్మానం కూడా జరిపారు. శ్రీ కె. నరసింహమూర్తి, శ్రీ పి. బి. సుబ్బారావు, కె. సూర్యనారాయణగార్లు సభలో ప్రసంగించారు.

అంతర్జాతీయ నృత్య నాటకోత్సవం

భారతీయ కళాకారులకు బహుమానం

న్యూఢిల్లీ, జూలై 17: ఇటీవల పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ నృత్య నాటక ప్రదర్శనోత్సవ సందర్భంలో ఇద్దరు భారతీయ కళాకారులకు బహుమానాలు లభించబడ్డాయి. "థియేటర్ జస్ నేషన్స్" వారు కొందుబహుమానాలను ఇచ్చారు. నుంచి అలంకరణకు కొంబాలు నాటకజట్టుకు బహుమానం ఇవ్వబడింది. పదవతేంద్రుడు ప్రదర్శనలు, రామాయణంలోని అలంకరణా రచన, దేవాలు ప్రశంసల పంయుక్తమైనవి. ఇందిరా కళామహాజట్టులోని శ్రీ నరసింహారావుకు నృత్య ప్రదర్శనకు డిప్లమా బహుమానించబడింది.

టూర్నమెంటు వివరాలు

హైదరాబాదు

హైదరాబాదు, జూలై 19:

(శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 నన్నబియ్యం కొత్త	74/80
2 దొడ్డుబియ్యం	63/65
3 అక్కుర్తు బియ్యం	63.75/68
4 19 నంబరు బియ్యం	64/66
5 గొట్టిబియ్యం	55/57
6 నెం. 24 బియ్యం	71/76
7 ఎస్. కె. టి. బియ్యం	72/74
8 కనుమబియ్యం	68/69
9 కె. 12 బియ్యం	71/72
10 ఢిల్లీ భోగాలు బియ్యం	68/70
11 తెల్లజొన్నలు	50/58.50
12 కాటిజొన్నలు	49/50
13 పచ్చజొన్నలు	46.62/47
14 పసుపు	125/127
15 కందులు	51.50/56.50
16 ఎర్రకందులు	46/49
17 పెసలు	48/58
18 మినుములు	49.75/58
19 అంగలు	
20 శనగలు	50/51
21 ఉలవలు	40
22 నెల్లలు	55/62
23 మిర్చి	180/260
24 చింతపండు	90/110
25 ఉల్లిగడ్డ	11/14.75
26 గోధుమలు	78/78
27 ఎర్రగోధుమలు	63/64
28 మక్కగోధుమలు	70/71
29 కనుమలు	65/67
30 పత్తులు	130/145
31 ఇలాచిపలుపుచిన్నది	82.50
32 ఇలాచిపలుపు పెద్దది	108/110
33 అవిశాలు	78/25
34 వరిగింజలు	40/48
35 నూనె 12 రేట్లు	21.75
36 పెద్ద కొబ్బరి	76/78
37 చిన్న కొబ్బరి	65/69
38 మిరప్పత్తి	75/77
39 పెసరపప్పు	72/74
40 శనగపప్పు	60/61
41 బఠాణీపప్పు	65/70
42 అంగపప్పు	49/54
43 ఇనియాలు	71.25/171.87
44 ఇలాచికాయ	

బంగారం వెండి మార్కెట్

హైదరాబాదు, జూలై 19: శ్రీ కనుమాల రాజు అండ్ కంపెనీ వారి బంగారం వర్తకులు, సిద్ధియాంబజార్, హైదరాబాదు. తూకం కిలోకు.

1. బంగారం	180.50
2. ఆభరణములు	180.75
3. కుదరకు	87
4. వెండి	218
5. చిల్లర అమ్మకం	2.22

మద్రాసు

మద్రాసు, జూలై 19:

నవరసు (చిల్లరధర)	రు 87-8-0
మైసూరుబంగారం	రు. 188-0-0
మూసా బంగారం	రు. 181-4-0
వెండి బిస్కెట్లు రెడీ (100 తు)	222-0-0
వెండి చిల్లరధర (తులం)	2-4-0

వేరుశనగ నూనె

(300 పౌండ్ల టాంకు 1 కి)

మద్రాసు గిడ్డంగిపై చిల్లరగా

ఎస్ పెల్లర్ 8% యస్. యస్. కి. రెడీ	రూ. 482

అ ము మ

500 పౌండ్ల రియల్ట్రాక్	220

వేరుశనగపప్పు

(550 పౌండ్ల టాంకు 1-కి)

(ఎంపికలాభ్య వేరుశనగపప్పు)

"కేవర్స్" కొత్తది	204-206
నమ్మకం	205-206
మిర్చి (వీశ ఒకటికి)	
రాయ్పూరు	రు. 8.50

కొబ్బరినూనె

(87 పౌండ్ల డ

నానావతి కేసు: సుప్రీంకోర్టు విచారణ

గవర్నర్ ఉత్తర్వుపై వాదోపవాదాలు

న్యూఢిల్లీ, జూలై 18: కమాండర్ నానావతికి విధించిన జీవిత ఖైదు ను మహారాష్ట్రి (బెనుకటి బొంబాయి) గవర్నరు నిలిపివేశారనీ, అతనిపై తాత్కాలికంగా అప్పటికిక్షమలేదనీ మహారాష్ట్రి అడ్వొకేట్ జనరల్ శ్రీ హెచ్. యం. శీర్వాయ్ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి (కాన్‌స్టిట్యూషన్ బెంచ్) నివేదించారు. కాబట్టి సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం శిక్ష అనుభవించటానికి ఆయన ఒప్పుకోవాలని లేదన్నారు.

తనకు విధించిన శిక్షపై అప్పీలు చేసుకోటానికి ప్రత్యేకఅనుమతికోసం పెట్టుకున్న అర్జీని విచారించేముందు వాది, (నానావతి) శిక్ష అనుభవించటానికి ఒప్పుకోవాలన్న సుప్రీంకోర్టు నిబంధన ఈ అభియోగంలో వర్తించదని శ్రీ శీర్వాయ్ అన్నారు.

బొంబాయి వ్యాపారస్తుడైన ప్రేమ్ భగవాన్‌దాస్ ఆహుజాను హత్యచేశాడనే ఆరోపణపై కమాండర్ నానావతికి బొంబాయి హైకోర్టు జీవితఖైదు విధించిఉన్న సంగతివిదితమే. హైకోర్టు ఉత్తరువుపై అప్పీలుచేసుకోవటానికి ప్రత్యేకఅనుమతికోసం ఆయన పెట్టుకున్న అర్జీవిచారణలో ఉండగా గవర్నర్ ఉత్తరువు ఎంతవరకు సక్రమము అనే అంశాన్ని గురించి సుప్రీంకోర్టు డివిజన్ బెంచి ముందే ప్రస్తావించిందిః

ఈ ఉదయం విచారణ ప్రారంభమైనప్పుడు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా వాదితరపు న్యాయవాది శ్రీ దాదాచంద్ జీనిఉద్దేశించి నానావతి గనుక ఈకోర్టు నిబంధనను శిరసావహించ గోరేటట్లయితే ఉత్తరువును గవర్నరుచేత రద్దుచేయించుకొని శిక్షను అనుభవించటానికి ఒప్పుకోవాలి అన్నారు.

వారిని నావికాదళం అధీనంలోనే ఉంటూ ఉండటానికి అనుమతిస్తూ గవర్నరు ఉత్తరువు చేశారనీ అతనిపై ఈ ఉత్తరువును అమలు జరుపలేదనీ ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. సుప్రీం కోర్టు నిబంధనను ఆయన శిరసావహించదలిస్తే, గవర్నర్ ఉత్తరువును రద్దు చేయించి శిక్ష అనుభవించటానికి సిద్ధం కావటం సులభమనీ, అప్పుడు ఆయన అర్జీని కోరువిచారించే వీలుంటుం

దనీ శ్రీ సిన్హా చెప్పారు.

"ఆఉత్తరువును రద్దు చేయించటంలో ఉన్న చిక్కు ఏమిటి?" అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు.

దీనికి దాదాచంద్ జీ సమాధానం ఇస్తూ సుప్రీంకోర్టు నిబంధనలతో దానికి ఎలాంటి విప్రతిపత్తి గానీ లేనందువల్ల ఆ ఉత్తరువును రద్దు చేయించవలసిన అవసరం లేదన్నారు.

న్యాయమూర్తి గజేంద్రగడ్కర్: కోర్టు నిబంధనలను శిరసావహించటానికి వాది సిద్ధంగానే ఉన్నాడు కాని, అతనికి స్వేచ్ఛ లేనందువల్ల అట్లాచేయలేక పోయాడని డివిజన్ బెంచిముందు నానావతి న్యాయవాది శ్రీ ఏ. యస్. ఆర్. చారి వాదించారు. అందుకనే తాను సుప్రీంకోర్టు నిబంధనలను శిరసావహించటానికి సిద్ధంగా ఉన్నానని చెప్పి ఆ ఉత్తరువు రద్దు చేయించవచ్చునని ప్రధానమూర్తిసూచించారు. "సుప్రీంకోర్టు నిబంధనలను శిరసావహించదలచానని గవర్నర్‌కు చెప్పేటట్లయితే దానికి గవర్నరుఅడ్డుకాడు."

శ్రీ దాదాచంద్ జీ: శిక్షనుంచి మినహాయింపుకోసం మొదట్లో దరఖాస్తుదాఖలు చేసినప్పుడు తన కక్షిదారుకు స్వేచ్ఛ లేనటు శ్రీ చారి చెప్పివున్నారు.

అయితే బొంబాయి హైకోర్టు ఫుల్ బెంచితీర్పుపతి అందినతరువాత వారు తమ వాదాన్ని మార్చుచేసుకున్నారు.

న్యాయమూర్తి కపూర్: శిక్ష ఒకటి అమలులో ఉందా?

న్యాయవాది: ఫుల్ బెంచి తీర్పు ప్రకారం శిక్ష ఏదీ అమల్లో లేదు.

శిక్షఒకటి అమల్లోఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంటున్నదనీ, ఈ అభియోగంలో గవర్నర్ ఉత్తరువువల్ల ఆ శిక్ష నిలిపివేయబడటంవల్ల అలాటిదేదీ ఇప్పుడు లేదనీ శ్రీ శీర్వాయ్ వాదించారు.

దీనిపై ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మహారాష్ట్రి అడ్వొకేట్ జనరల్, యూనియన్ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్‌ల వైఖరి ఒక విధంగా ఉన్నందువల్ల, ఈ విషయంలో ప్రతివాదాలుగూడా ఏమిటో ఈ కోర్టు విన దలచుకున్నదన్నారు. వాది శిక్ష అనుభవించటానికి తిరస్కరణ, అతడు తన పరిశీలనకు సంబంధించిన విల్లును కోర్టు సభ్యులు అడ్వొకేట్ జనరల్ లేనట్లు అడ్వకేట్ జనరల్స్ ఉభయులు సూచించారు.

నేటి ఉదయం నానావతి అభియోగం విచారణకు వచ్చినప్పుడు కోర్టుహాలు యావత్తూ జనంతో క్రిక్కిరిసిపోయింది.

ఫలహారాల అనంతరం విచారణ మళ్లీ ప్రారంభమైనప్పుడు న్యాయమూర్తి శ్రీ సుబ్బారావు, శ్రీ శీర్వాయ్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన వాదం కొంత చిక్కుగా ఉన్నదనీ, గవర్నర్ ఉత్తరువు గనుక సక్రమమే అయితే సుప్రీంకోర్టు నిబంధన రానే రాదనీ ఆ వాదం స్ఫురింపజేస్తున్నదన్నారు. అది విధిగా అట్లా ఉండవలసిన అవసరం లేదంటూ, ప్రస్తుత అభియోగంలో నేరస్థుడుగా నిర్ణయించటము, శిక్ష విధించటము రెండూ ఉన్నందువల్ల వాదికి అప్పీలు చేసుకునే హక్కు లేదన్నారు. ఆ అప్పీలును విచారించటము, విచారించక పోవటము అనేది సుప్రీంకోర్టు ఇష్టాయిష్టాలను బట్టి ఉంటుందని శ్రీ సుబ్బారావు చెప్పారు. నిందితుడు గవర్నర్ ఉత్తరువును కావాలని తెచ్చుకున్నారనీ, ఆ ఉత్తరువు తమను బద్ధంచేయదనీ గూడా న్యాయమూర్తి శ్రీ సుబ్బారావు విదితం చేశారు.

శ్రీశైలం ప్రాజెక్టు

శతవిధాలా శివ ప్రణాళికలోనే: కేంద్రమంత్రి హామీ

హైదరాబాద్, జులై 19: 'శ్రీశైలం ప్రాజెక్టు తృతీయ పంచవర్ష ప్రణాళికలో శతవిధాల చేర్చగలమని అనుకుంటున్నాము' అని కేంద్రప్రభుత్వ జల విద్యుత్ శాఖ ఉపమంత్రి శ్రీ జె. సుఖ్‌లాల్ హాథీ ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

కృష్ణానదిపై మంచి అనువైన సుందరమైన స్థలములో అన్నివిధాలా లాయకీ అయిన శ్రీశైలం విద్యుత్ ప్రాజక్టు వస్తే ఆంధ్రకు, భారతదేశానికి పేరు రాగలదని శ్రీ హాథీ అన్నారు. రు 49 కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు మూడు లక్షల ఇరవై వేల కిలోవాట్ల విద్యుత్‌ను వుత్పత్తిచేయగలదు. ఆంధ్రప్రభుత్వము శ్రీశైలం ప్రాజెక్టును గూర్చి చేసిన దరఖాస్తు నివేదిక కేంద్రజల విద్యుత్ మండలి పరిశీలనలో వున్నది.

నిన్నరాత్రి కేంద్ర ఉపమంత్రి, రాష్ట్రపబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, కేంద్రజల విద్యుత్ మండలి సభ్యుడు డాక్టరు కె. యల్. రావు శ్రీశైలం వెళ్ళడానికి ఇక్కడనుండి కర్నూలు వెళ్లారు. ఇవాళ మధ్యాహ్నం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ చేస్థలాన్ని వారు చూస్తారు.

ఆంధ్రప్రభుత్వ ప్రతినిధులు వచ్చే నెల రెండవవారంలో ఢిల్లీ వెళ్లినప్పుడు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణము విషయమై వివరాలు తెలియవలవు.

అనంతపురం జిల్లా రాజకీయ సభవాయిదా

అనంతపురం జిల్లా రాజకీయ మహాసభ ఈ నెల 28, 29 తేదీలలో జరుగునని ప్రకటింత బడింగు. కాని సభాప్రారంభపులైన శ్రీ సంజీవ రెడ్డి గారు కొరణాంతరములచే రాజాలమని తెలిపినందున సైభ వాయిదా లేయబడింది. మరల నెప్పుడు సమావేశ మగునది నిర్ణయం కాలేదు.

నేపాల్ సరిహద్దునుంచి

ఈనెలలోగా చైనా దళాలతరలింపు

కొయిరాలాకుచౌఎన్‌లైహామీ

ఖట్మాండూ, జులై 19. చైనా నేపాల్ సరిహద్దుకు 20 కిలోమీటర్ల వెనుకకు తమసైన్యాన్ని ఈ మాసాంతంలోగా తరలించగలమని ఆశిస్తున్నట్లు చైనాప్రధాని శ్రీ చౌఎన్‌లై, నేపాల్ ప్రధాని శ్రీ కొయిరాలకు తెలియపరచినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

చైనా-నేపాల్ సరిహద్దు ఒప్పందం ప్రకారం ఈ పని ఎప్పుడో జరుగవలసిందికాని టిబెట్ విప్లవకారులను అణచివెయ్యడంకోసం ఒప్పందాన్ని ఉల్లంఘించక తప్పలేదని పెకింగ్ లోగడ చెప్పివున్నది. ఇందుకు నేపాల్ తీవ్రాతితీవ్రంగా నిరసన తెల్పగా చైనా 10 కిలోమీటర్లు వెనుకకు తన సాయుధదళాలను మళ్ళించింది. ఈ పప్పులుడకవని ఒప్పందం ప్రకారం 20 కిలోమీటర్ల వరకు పరుగు తీయాలని నేపాల్ గడ్డించింది, గర్జించింది.

క్రిందటి శుక్రవారమే చౌనుంచి కొయిరాలాకు ఒక లేఖ వచ్చింది. సరిహద్దు ఒప్పందాన్ని అతిక్రమించినట్లు చౌ ఒప్పుకోకపోయినా నేపాల్ వాంఛితానికి తలవొగ్గారు. సరిహద్దు ప్రాంతంలో తిరుగుబాటుదార్లను చీల్చి చెండాడం పూర్తిఅయిన తక్షణంలోనే కొయిరాలా గీసినగీటుకు పోగలమని చౌ గట్టిగా చెప్పారు. జులై మాసాంతానికి ఆ పని పూర్తికాగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారుకూడా.

ముస్తాంగ్‌లో ఒక నేవాల్ ఆఫీసరును చైనావారు చంపివేయడంపై కొయిరాలా చేసిన వాదనకు చౌ అంగీకరించలేదు. సంఘటన జరిగిన ప్రాంతం చైనా అంతర్భాగమని చౌ పునరుద్ఘాటించారు.

సరిహద్దువద్ద మోహరించిన చైనా సైన్యాలు గురించి కొంత సమాచారాన్ని శ్రీ చౌ శ్రీ కొయిరాలాకు వెల్లడిచేశారు.

పాత వేళలకు రైళ్ళ రాకపోకలు

ఆగసు 1 నుంచి ప్రారంభం

కాకినాడ, జులై 19: ఆగస్టు 1 నుంచి ప్రజలకు మరింత సౌకర్యంగా వున్న పాత వేళలకు రైళ్లు నడిపించడానికి దక్షిణ రైల్వే అధికారులు పన్నాహాలు చేస్తున్నారు.

మొన్న మధ్యను మద్రాసులో రెండురోజులు జరిగిన రైల్వేల ప్రాంతీయ కైమ్‌టేబుల్ సంఘ సమావేశాలలో హాల్టానివచ్చిన శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ నేడీవిషయాన్ని ఇక్కడ వెల్లడించారు. (స్వ. వి.)

లండన్, జులై 18: కామన్ వెల్త్ సైంటిఫిక్ కమిటీకి గత వారంలో యిక్కడ జరిగిన ఎన్నికలలో భారతదేశానికి సంబంధించిన శ్రీ ఎమ్. ఎస్. థాకరె అధ్యక్షుడుగా ఎన్నికయారు. ఈ కమిటీ రాబోయే సమావేశాన్ని భారత దేశంలో జరుపమన్న భారత ప్రభుత్వపు అభ్యర్థనను ఆమోదించింది. ఈ సమావేశం బహుశః 1962 చివరిభాగం లోనో 1963 మొదటి భాగంలోనో జరుగుతుంది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అదనంగా మరో రు 2 కోట్లు

కేంద్రంనుంచి సంపాదించాలని నిర్వహణామండలి సమావేశం

హైదరాబాద్, జులై 19: నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని ఉధృతము తగ్గకుండా వుండాలంటే సంవత్సరానికి 9 కోట్ల రూపాయల కేటాయింపు సరిపోదని, నాగార్జునసాగర్ నిర్వహణమండలి భావించింది. తమ స్వంత నిధులనుండి కేటాయించటమేగాక మరో రెండుకోట్ల కేంద్రంనుండి సంపాదించటం అవసరమనికూడా మండలి అభిప్రాయపడుతున్నది.

నిన్న ఇక్కడ జరిగిన మండలి సమావేశమునకు ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో మండలి డాము, కాలవల నిర్మాణం, బడ్జెటును పరిశీలించారు.

సీమెంటు సరఫరా విషయమై పరిశీలించి మాచర్ల సీమెంటు కర్మాగారం విస్తరణ కార్యక్రమం పూర్తికానందున హెచ్చు ధరకు ఇతర తాసీమెంటును కొనవలసి వస్తోందని చెప్పి ఆ విషయాన్ని భారతి ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చారు.

కాల్వల నిర్మాణమునకు వెంటనే 80 లక్షల రూపాయల విలువగల యంత్రాలను ఖరీదు చేయవలసి వుంటుందని ఈ సందర్భమున ప్రధాన ఇంజనీరు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని బోర్డుకు తెలియజేయబడింది.

సీబ్బంది విషయంలో అప్పర్ డివిజన్ గుమాస్తాలు కొరతగా వున్నారని తెలుసుకొని బోర్డు కొంతమంది గుమాస్తాలను వెంటనే కేటాయించవలసిందిగా పబ్లిక్ సర్వీసు కమిషన్‌ను కోరారు.

నాగార్జునసాగర్ డాము క్రింద మునిగిపోయే కుడివైపు నాలుగు గ్రామాలు ఎడమవైపు 14 గ్రామాల పునరావాసమునకు కుడివైపున కండ్లగుంటవద్ద, ఎడమవైపు అడివిదేవరపల్లివద్ద పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వలస వచ్చే వారికి ఇచ్చే నిమిత్తము ఈ రెండు కేంద్రాలలో 2500 యకరాల చొప్పున అడవిని కొట్టివేసి గ్రామ కంఠములను నిర్ణయించారు. రోడ్లు, బావులనిర్మాణం జరుగుతోంది. కుడివైపు గ్రామాలవారు చాలావరకు కొత్తస్థలం చేరుకున్నారు. ఎడమవైపువారు మెల్లిగా చేరుకుంటున్నారు. ప్రభుత్వమువారి కొత్తవు తర్వు ననుసరించి కొన్నిచరతులకు లోబడి ఒకొక్క కుటుంబానికి పదిసెంట్లని వేశివస్థలం అయిదుయకరాల వ్యవసాయ భూమి ఇస్తారు. ఇంతేగాక గృహనిర్మాణమునకుగాను రు 800 లు విరాళం ఇస్తారు. అడవి దేవరపల్లిలో వంద అయిదు యకరాల ప్లాట్లను ఇవ్వటం పూర్తిఅయి వానిలో కొన్నింటిలో సాగు కూడా ప్రారంభమైంది.

అనధికార సంస్థ భారత సేవక్ సమాజం వారికి కంట్రాక్టు ఇచ్చే విషయంలో లోగడచేసిన తీర్మానమును మండలి పునరుద్ఘాటించింది. ఎడమకాలవపై పున 25 లక్షలరూపాయల పనిని సమాజానికి అప్పగించారు. వారు పనిని సంతృప్తికరముగా చేస్తున్నారు. పని అయిపోయినతరువాత తిరిగి ఇచ్చేపద్ధతిన సమాజమువారు రు 8 లక్షలు ఉధారా వారు కూడా కట్టారు.

తాత్కాలిక సిబ్బందికి ఇంక్రిమెంటు ప్రతిపాదనలనుకూడా మండలి ఆమోదించింది.

యాత్రికుల సౌకర్యార్థము గోదావరిపై సంస్థ బస్సు సర్వీసును ఎడమవైపు డామువద్దనుండి కుడివైపున నాగార్జునకొండవరకు పొడిగించారు. ఇంతేగాక స్థానికముగా తిరిగేందుకు ఒక బస్సును అక్కడ నిల్వవుంచారు.

వెంటాడిన అదృష్టం

న్యూయార్కు, జులై 19: గ్లాస్గోలో (బ్రిటన్) పీచు. త్రాళ్ళు, నార వగయిరా అమ్మే వర్తకుడు ఒకతను విదేశీయాత్రికుడు చనిపోయాడు. అతను దమ్మిడీకూడా మిగల్చలేదనే బంధువులు అభిప్రాయపడ్డారు. కాని అతని పరువు క్రింద చూస్తే 90 వేల పౌనులుగల ఒక డబ్బు కనిపించింది. దాని వెంటనే ఒకపీలునామాకూడావున్నది. అందులో తన మేనల్లుడు ఒకతనికి ఈ డబ్బులో అధికభాగం చెందాలని వ్రాశాడు.

ఆ మేనల్లుడికోసం అమెరికన్, స్కాటిష్, బ్యాంకర్లు విదేశీ పాటు గాలించి చివరకు కనుక్కోగలిగారు. అతనిపేరు జీమ్ డోబిన్స్ వయస్సు 51 సంవత్సరాలు పట్టభద్రుడు మాజీ సైనికుడు ప్రస్తుతం ఇక్కడకు కొంచెం దూరంలోవున్న పిచ్చివాళ్లి ఆస్పత్రిలో పోర్టరుగా పనిచేస్తున్నాడు.

"మీ మేనమామ నీకోసం ఎంతడబ్బు నిలవేశాడో తెలుసా?" అంటూ చెప్పగానే "ఓహ్! ఇందులో పెద్ద సంబరపడాల్సిందేముంది!" అని బదులు చెప్పాడు.

నాగార్జునసాగర్ ధూముల విమాన సర్వే

హైదరాబాద్, జులై 19: నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద మునేరు కట్టలేరు మధ్యగల 2 లక్షల 75 వేల ఎకరాలభూమిని విమానంలో సర్వే చేయటం పూర్తిఅయినట్లు ఈ ప్రాజెక్టు నిచేదికనుబట్టి తెలుస్తున్నది.

రాష్ట్రంలో కొత్త పాఠశాలలు

బొబ్బిలి తాలూకాలో

శుద్రాసు, జులై 15: కొత్తపాఠశాలలు ప్రారంభోత్సవాలు జరిగినట్లు రాష్ట్రంలోని పెక్కుప్రాంతాలనుంచి వార్తలు వచ్చాయి. సంగ్రహంగా వాని వివరాలు ఇవి:—

శ్రీకాకుళం జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ బెండి కూర్మన్న (ఎం. ఎల్. సి.) బొబ్బిలి తాలూకాలోని ఉద్దిములు, చింతాడు గ్రామాలలో మాధ్యమిక పాఠశాలలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పెద్దింటిరామస్వామి (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు, శ్రీయుతులు టి. లచ్చున్నాయుడు (బొబ్బిలి సమితి అధ్యక్షులు) గోనకన్నారావు, అన్నాబత్తుల అప్పారావు (నాప్ బ్లాకుల అధ్యక్షులు) ఉపన్యసించారు.

కొత్తపేట — ఒంగోలు

కొత్తపేట తాలూకా పుల్లేటికుర్రులో పరిషత్తుమాధ్యమిక పాఠశాలను ఈ ఏడాది నుంచి పరిషత్తు ఉన్నత పాఠశాలగా మార్పు చేశారు. ఈ మార్పుకోసం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ డి. వి. రామారావు, తొత్తరమూడి సమితి అధ్యక్షులు శ్రీ దంతులూరి వరహాలు గార్లు కృషిచేశారు.

ఒంగోలులోని కొత్తపేటలో ఆంధ్రకేసరి మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలుకు సబార్డినేట్ జడ్జి శ్రీ కె. హెచ్. భూషణరావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ గుండ్లపల్లి ఆదినారాయణ రావు అధ్యక్షత వహించారు. కౌన్సిలర్ శ్రీ ఆదిపూడి వెంకట సుబ్బారావు స్వాగతం చెప్పారు. కమిషనర్ శ్రీ సయ్యద్ అహమ్మద్, శ్రీ లల్. సాంబయ్య, శ్రీ రమణదాస్ ప్రసంగించారు. కౌన్సిలర్ శ్రీ ఎ. జ. సుబ్బారావు అభినందనాలు చెప్పారు.

గోనెగండ్ల - ఒంటిమిట

కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యర్యాన పత్తికొండతాలూకా గోనెగండ్ల గ్రామంలో మిడిల్ స్కూలు ప్రారంభమైంది. పెద్ద నేలటూరు, కులుమాల, పెద్ద మరవీడు, చిన్న మరవీడు, కైరనాడ, గాజులదిన్నె, ఒంటెడు దిన్నె గ్రామ వాసుల విరాళంతో ఎలిమిదవ తరగతి ప్రారంభించారు. పాఠశాలల అభివృద్ధికి శ్రీ జె: వెంకటరామి రెడ్డి అధ్యక్షులుగా, శ్రీ ఎం. రంగము నిర్వాహకార్యదర్శిగా 29 మంది సభ్యులతో ఒక సంఘం ఏర్పడింది.

కడపజిల్లా ఒంటిమిట్టలో ఎస్. ఎస్. ఎల్. సి. తరగతి ప్రారంభించారు. ఇందుకు శ్రీ కె. సుబ్బారామి రెడ్డి ఉపన్యాసాలు ఒక విశేష ఏర్పాటు చేసింది.

బందరులోని మాచవరంలో వున్న సెంటుజాన్ మెరీస్ హైకండరీ స్కూలులో అయిదుపఫారం విద్యార్థినులకు కుట్టులని, స్వూరసేత శిక్షణ తరగతులు జిల్లాకలెక్టరుపర్సనల్ అసిస్టెంటు ప్రారంభించారు. మేనేజరు శ్రీమతి జోసఫ్ రత్నం అందరికీ ఆహ్వానం చెప్పారు.

కర్నూలు-కడప మధ్య ఎక్స్‌ప్రెస్ బస్

ప్రభుత్వం అనుమతి

కర్నూలు, జులై 16: రైలు ప్రయాణీకుల సౌకర్యం కోసం, కర్నూలు-కడప పట్టణాల మధ్య ఎక్స్‌ప్రెస్ బస్సును నడపేందుకు ఈ 10 వ తేదిన ప్రభుత్వం అనుమతినిచ్చింది.

ఈ జిల్లాపరిషత్తు సభ్యుడు శ్రీ వై. మహానందరెడ్డి, ఆళ్లగడ్డ తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సీ. పుల్లారెడ్డి కార్యదర్శి శ్రీ అర్. వి. వేపాద్రి ప్రభుత్వానికి కృతజ్ఞత తెల్పారు.

పంజాబ్ భాషాసమస్య పరిష్కారానికి కొత్త పథకం

ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ వివరణ

చాండీగఢ్, జులై 18: ద్విభాషా రాష్ట్రమయిన పంజాబ్‌ను తూర్పు, పశ్చిమ ప్రాంతాలుగా తిరిగి నామకరణం చేయాలని ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ సూచించారు. విలేఖరులతో మాట్లాడుతూ తమ క్రొత్త పథకం భాషాసమస్యకు పరిష్కారం కాగలదని, ప్రయివేటు పాఠశాలలకు దీనినుంచి మినహాయింపు ఇవ్వవలసి వుంటుందని చెప్పారు. దీనికి తాము ఐక్యతా పథకం అని పేరుపెట్టామన్నారు. ప్రధాని శ్రీ నెహ్రూకు, హోం మంత్రికి, ఈ విషయం విశద పరచామన్నారు.

కాంగ్రెసు శాసనసభ్యులతోను, మంత్రులతోను, రాష్ట్ర కాంగ్రెసు సభ్యులతోను కూడా శ్రీ కైరాన్ దీన్నిగురించి చర్చలు సాగిస్తున్నారు.

ఈ పథకం ప్రకారం రెండు ప్రాంతాలలోను ప్రాథమిక దశలో విద్యాబోధన ప్రాంతీయ భాషల్లోనే జరుగుతుంది. రెండోభాష నేర్చుకోవలసిందిగా పట్టిడి ఏమీ వుండదు. ప్రభుత్వోద్యోగాలు చేయాలనుకునేవారు రెండుభాషలు తెలుసుకుని వుండాలి.

ఇంకొక దొంగనోటు ముద్రణ కేసు

3 లక్షల విలువచేసే నోటును ముద్రించినటు పోలీసుల అంచెనా

నాగపట్టణం, జులై 18: కొట్టాయం వాస్తవ్యుడు కె. అర్, అంథోని జులై 16న అరెస్టు చేసి ఇంకొక 100 రూపాయల దొంగనోట్ల ముద్రణకేసును పోలీసులు కనుక్కున్నారు. కోయంబత్తూర్ దొంగనోట్లముద్రణకేసుకై అంథోనీని పోలీసులు నేలంక్కని గ్రామంలో అరెస్టు చేశారు.

1954 నుండి ఎర్నాకులం, కొచ్చిన్‌లలో రు 100ల దొంగనోట్ల ముద్రణ సాగుతున్నదని, 3 లక్షల విలువచేసే 100 రూపాయల నోట్లు ముద్రింపబడినవని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో ఇద్దరు లారీబ్రోకర్లు, నాగపట్టణంలోని ఒకఎగుమతి-దిగుమతులవ్యాపారస్థుని పోలీసులు అరెస్టు చేశారు.

ఉంపుడుగత్తెల కోసం తగాదాలో హత్యానేరం

ముద్దాయికి మరణశిక్ష

రాజమండ్రి, జులై 17: తూర్పు గోదావరిజిల్లా సెషన్సుజడ్జీ శ్రీ నందగిరి వెంకట్రావు పంతులు, గతమార్చి నెలలో రాజమండ్రిలో జరిగిన గోపాలన్ హత్యానేర విచారణకేసులో నిన్నటి రోజున తీర్పుయిస్తూ - ముద్దాయి శ్రీ సంపాని వీరన్నకు ఉరిశిక్ష విధించారు.

ఈ కేసులో తీర్పువినుటకు చాలమంది పట్టణ ప్రజలు ముందుగావచ్చి కోర్టుహాలు గాలరీఅంతా నిండి కూర్చున్నారు.

నేరారోపకుల కథనం ప్రకారం మార్చి 20 రాత్రి, ఎ. గోపాలన్ కడియాల నూర్యారావు. పిల్లి వెంకటేశ్వర్లు గారలు ముద్దాయి వీరన్న యింటికివచ్చి అక్కడ యిద్దరు వ్యభిచారస్త్రీలను చూచి, ఒకరు కావాలని కోరారు. ముద్దాయి వీరన్న ఉద్రిక్తుడై తనవద్దగల బాసుతో సూర్యారావును కొట్టాడు. సూర్యారావు వెంకటేశ్వర్లుగారలు సహాయమునకు కేకలిడుతూ బయటకు పరుగెత్తారు. ముద్దాయికూడా సహాయానికి కేకలెట్టగా గద్దాడ అప్పారావు తో వచ్చాడు. సూర్యారావు వెంకటశ్వర్లుగార్లూ అప్పారావు కొట్టుకుంటూ వుండగా-ముద్దాయి లోనికి పోయి తుపాకీ తెచ్చి పేల్చాడు. తత్ఫలితంగా గోపాలన్ చనిపోయాడు.

నిందితుని తరఫు వాదనలో ముద్దాయి తన రక్షణార్థము తచ్చిన అప్పారావుతో యిద్దగు కలబడి పోట్లాడుతూ వుండటం చూచి అతనిని కాపాడుటలో కలగజేసుకున్న అదను లో, ఎవరో తుపాకి వుపయోగించి వుంటారనీ, ఆ నేరము తాను చేయలేదనీ తెల్పాగు.

న్యాయాధిపతివద్ద ముద్దాయి పీనలు కోడు 324, 302 సెక్షనుల క్రింద నేరారోపణ చేయబడివున్నాడు. న్యాయాధిపతి 324 సెక్షను క్రింద నేరములో ముద్దాయిని విడుదల చేస్తూ-302 సెక్షను దాఖలా నేరములో నిందితుడుగా నిర్ణయిస్తూ ఉరిశిక్ష విధించారు.

నేరారోపకుల తరఫున ప్రభుత్వ న్యాయవాది కల్లూరి ఎల్లారెడ్డి, ముద్దాయి తరఫున జి. ఎస్. కృష్ణ, శ్రీ. పాండురంగారావుగార్లు వాదించారు.

Announcing

ఏజంటు కావలెను

దినుమతి అయిన చేతిగడియారములు, టేబిలుగడియారములకు ఆర్డర్లు ప్రచారం చేయుటకు కావలెను. కమిషను హెచ్చింపబడినది. వివరములకు వెంటనే వ్రాయండి.

VIJAYA RAJAN WATCH CO
P.B. No: 3068, Bombay-3

ఏజంట్లు కావలెను

ఆర్డర్ బీయమైన డిజైనులుగల మా ఆఫ్ సెట్ కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచికమిషను. వివరాలకు 2రు॥ పైస్టాంపుతో వ్రాయండి.

Ajanta Art Calendar Mfg. Co.,
P. B. No. 255, MADRAS-1.

డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeopathic College,
(AM) Jullunder City.

విషపు కోతగాయములకు

జామ్-బక్ తో త్వరితంగా మానును

కోతలు, పగుళ్లు, కరచి కాటులు, త్వరితంగా తీవ్రరించును . . . కాళ్ల వాపులు, వ్రణములు, కాలిన పుండ్లు, విషగాయములను దూరిగా మానును . . . రం గక్షణి నిర్మాణించును. ఏదైన కైనను జామ్-బక్ వాడవచ్చును. ఇది చర్మవాపులకు నానావిధ మూలికా ఔషధము. దీనిలో జంతు క్రొవ్వులు, నూనెలు లేవని గ్యారంటీ చేయబడినది.

ఇది చర్మవ్యాధి నివారణకు చర్మసౌందర్యమునకు ఒక్కటే—జామ్-బక్, జగలగా లేని ఔషధ క్రీమును వాడి చూడండి.

Zam-Buk

జామ్-బక్ మూలికా బామ్ మరియు ఔషధ క్రీమ్

ఇది మండల వ్యాపారి లందరివద్దను దొరకును పి. ఇ. పుర్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి

పోల్ ఏజంట్లు: దాదా & కంపెనీ, 86, సైదపేట నాయకన్ వీధి, మద్రాసు-2.

టాటావారి 5 0 1 బార్ సబ్బు

పసిబిడ్డలు గ్లాక్సోవల్ల బాగా పెరుగుదురు

గ్లాక్సో, చనుపాలులేని పసిబిడ్డలకు సంపూర్ణ పాలాహారము అది శుద్ధమైనది, సులభంగా జీర్ణమగునది మరియు బలంగాను ఆరోగ్యవంతంగాను పెరుగుటకు శిశువులకు కావలసిన ఐరన్, విటమిన్ డి, ఆదనంగా కలిగియున్నది.

గ్లాక్సో బేబీ పుస్తకము ఉచితప్రతికోసం, 50 న. పై. కరపాలు బిళ్లలను (తపాలా బిళ్లల నిమిత్తం) గ్లాక్సో, పుష్పా రోడ్, మద్రాస్-2. ఈ చిరునామాకు పంపండి.

Glaxo

పౌడర్స్-నాణ్యత లేక విదర మూసిన మెదలు, తరువాత పాలుత్రాగే బిడ్డలు లేక పోత పాలు త్రాగే బిడ్డలు పసిబిడ్డ అందరికీ, పాలతో పాటు పౌడర్స్ రూపమున ఆహారము కావలెను. (ఉచిత పౌడర్స్ నమూనాకోసం 15 న. పై. కరపాలు బిళ్లలను, కరపాలు బిళ్లల నిమిత్తం, గ్లాక్సో, పై చిరునామాకు పంపండి.

గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాస్ . న్యూఢిల్లీ . గౌహతి . విజయవాడ . త్రివేండ్రం

రోజల్లా హాయిగానుండుటకు

హిమాలయా బుకే

టాల్‌కమ్ పౌడర్

పుష్పవంటి మెత్తని హిమాలయా బుకే టాల్‌కమ్ పౌడర్, స్నానానంతరం మీ శరీరమంతటా రుద్దుకోండి. అది చెమటను హరించి మీవుండే పరిసరాలను గమనించకుండా, చాలా ఉల్లాసకరమైనదిగా! అది మీ అందాలమీరో అందరికీ దివ్యమైన టాల్‌కమ్.

గడియల పంచాంగం

కార్వరినామ సం॥ ఆషాఢ బహు ద్వాదశి
1960 సం॥ జూలై 20 బుధవారం
బుధ: ద్వాదశి ఉ. 8-10 తోటి
ఉ॥ 7-55
నక్షత్రం వ. 2-7 ల 3-51 లకు.
అమృత ప్రయోగము జూలై 21 గురువారం
గురు: ప్రయోగము రా॥ 7-11 మ్యరకర
రా॥ నక్షత్రం 7-40 జ 9-25 లకు.



ఆంధ్రపత్రిక

ఎవరు లేయవి యెనుసంచిన
పరివార యుద్ధియము తన మనుంబున తగు దా
పాడ-ప కలి కేశవునికి
కలయాజ్ఞకు పరమపదస్థకము. కిల్లన్
(మహాభారతము)

కార్వరినామ సం॥ ఆషాఢ బహు ద్వాదశి
బుధవారం

అస్సాం కిల్లోలం

భాషా సమస్యపై అస్సాంలో ఉద్రేకాలు ప్రజ్వరిల్లుతూనే పొంగు మాదిరిగా సుప్రతిష్ఠిత రూపం ధరించిన కారణం చేత ఆ రాష్ట్రం విపరీత బీభత్సానికి గురికావలసివచ్చింది. దాదాపు రెండు వారాలపాటు చెలరేగిన ఈ మహాసంక్షోభంలో రాష్ట్ర ప్రజలు యమయాతనలు అనుభవించారు. బెంగాలీ భాష మాట్లాడే అల్పసంఖ్యాక వర్గానికి జీవితభద్రతే మృగ్యమై పోయింది. సంక్షోభ పరిస్థితులను అదుపులో పెట్టడానికి పలు చోట్ల కర్ఫ్యూల మీద కర్ఫ్యూలు విధించవలసివచ్చింది; వాటిని ధిక్కరించిన వారిపై కాల్పులు జరిగినా ఫలితం కనబడనందు కారణం చేత, చివరకు తమే సేనలకే అప్పగించవలసి వచ్చింది. అప్పటికిగాని పరిస్థితి కొంతవరకైనా కుదుటపడినట్లు కనిపించలేదు.

అస్సాంరాష్ట్రంలో అస్సామీ భాషే అధికారభాషగా వుండాలనే సాధారణ ప్రతిపాదన ఇంత విపరీతమైన పరిణామాలకు దారితీయడం అతి విచారకరమైనవిషయం. తమ రాష్ట్రంలో అస్సామీ భాష మాట్లాడే వారు సగానికి సగంమందికూడా లేరనే అంశాన్ని అస్సామీ ప్రజలు కూడా కాదనలేరు. బిహారీ వారు బెంగాలీ భాషను, ఇతర కొండప్రాంతాల భాషలకు చెందినవారు. ఇతర భాషా వర్గాలను కాదనలేకే అస్సాం ప్రభుత్వం ఇంతకాలంగా అస్సామీ భాషను అధికార భాష చేసే ప్రయత్నం తీసుకోలేదు. అయితే ఈ విషయంలో ఒక నిర్ణయం జరగాలన్న ఆలోచన మాత్రం రాష్ట్రంలో జరగక పోలేదు. కమ్యూనిస్టు పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ మొదలైన కొన్ని రాజకీయ పక్షాలు అస్సామీ అధికారభాషగా అంగీకరించినట్లు పట్టదల వహించి అవకాశం దొరికినప్పుడల్లా ప్రచారం చేస్తూ వచ్చినవి. తరచుగా సాగుతున్న ఈ ఆందోళన ఫలితంగా రాష్ట్ర కాంగ్రెసు పాలకులు ఒక నిర్ణయానికి రాకతప్పలేదు. బెంగాలీ మొదలైన భాషలు అల్పసంఖ్యాక వర్గాలకు కొన్ని సౌకర్యాలు కల్పిస్తూ రాష్ట్ర కాంగ్రెసు ఆమోదించినట్లైతే గాని, తియాసైనట్లుగాని జాస్తాం ప్రజలకు [illegible] అల్పసంఖ్యాకులకు [illegible] అల్లకల్లోలం [illegible] ఏర్పడ [illegible] మాతృభాష వారికి అత్యంత ప్రేమపాత్రమైనదే కావచ్చు; దాని సమగ్ర వికాసానికి, అభ్యుదయానికి ఎంత అపారమైన కృషి అయినా చేసుకోవచ్చు. అలతమాత్రం చేత ఇతర భాషలను ద్వేషించవలసిన పనిలేదు. పైగా, ఇతరభాషల అభివృద్ధికి, వికాసానికి యథాశక్తి సహాయపడవలసిన బాధ్యత ప్రతి అధికారి నంత్యాక భాషావర్గంమీదా వున్నది. తమ రాష్ట్రభాగ్యోన్నతిని సాధించడంలో భాగస్వాములుగవున్న సోదర బెంగాలీలపట్ల తమకు ప్రత్యేక బాధ్యతలు వున్నవని విస్మయాన్ని అస్సామీ ప్రజలు గ్రహించక పోవడం అనుచితమనే చెప్పాలి. ఎవరు ఏ భాష మాట్లాడినా అందరూ భారతీయ పౌరులేనని ఇతర ప్రధాన భాషావర్గాలతో పాటు వారికి మనుగడకు, అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు పుష్కలంగా గ్రహించని పక్షంలో ఈ భాషాద్వేషమన్నది మహా వ్యాధిలా జాతిని కృంగదీసివేస్తూ దహించివేయగలదు.

మద్రాసులో తెలుగు పాఠశాలలు

మద్రాసు నగరంలో తెలుగు పాఠశాలలు మూసివేసినట్లు తనకు తెలియదని, అటువంటి దేమైనా జరిగినట్లు దాఖలాలు చూపినట్లయితే మద్రాసు ప్రభుత్వం తగుచర్య తీసుకొంటుందని ఆంధ్ర విద్యామంత్రి, శాసన సభలో చెప్పారు. కేవలం మద్రాసు మంత్రులిచ్చే సమాచారాన్ని వేదవాక్యంగా స్వీకరించి తృప్తిపడేకన్నా, ఒకసారి ఈ నగరానికి విచ్చేసి స్వయంగా విచారిస్తే తెలుగుపిల్లలు చదువుకోసం పడుతున్న అవస్థ లెటువంటివో తనలకే అవగతమవుతుంది. అప్పటికిగాని పరిస్థితి కొంతవరకైనా కుదుటపడినట్లు కనిపించదేమో!

మద్రాసులో తెలుగుపిల్లల చదువు సమస్య ఈనాటిది కాదు. దాదాపు ఒక దశాబ్దంగా ఆందోళన సాగుతునే ఉన్నది. ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తర్వాత, ఏ ఆంధ్రమంత్రి మద్రాసు వచ్చినా, మద్రాసులోని తెలుగుపౌరులు తమపిల్లల విద్య కోసం పడుతున్న అవస్థలను ఏకరవు పెడుతూనే ఉన్నారు.

ఒకటో అరో తప్ప మద్రాసులో తెలుగు పాఠశాలల నేవీ నేమీ లేవంటే అతిశయోక్తికాదు. అదివరలో ఉన్న కొద్ది తెలుగు పాఠశాలలు ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి విద్యామంత్రిగా ఉన్న శ్రీ అవినాశలింగంచెట్టి హయాంలోనే అంతరించి పోయాయి. పోగా అక్కడక్కడ కొన్ని పాఠశాలలోనూ గ్రామ తెలుగుసెక్షను క్లాసుకు ఒకటి అరచొప్పున ఉంచారు. తెలుగు ప్రజలు ఎక్కువగాఉన్న నగర ప్రాంతాలలో కూడా ఈ సెక్షనుసంఖ్య మెరవలేదు. తెలుగుపిల్లలు తగినంతమంది రావడం లేదన్న నెపంతో కొన్నిచోట్ల తెలుగు సెక్షను ఎత్తివేసిన సందర్భాలున్నవి. కాబట్టి దూరాన ఉండే మద్రాసులో తెలుగుపిల్లల చదువుకు ఇబ్బందులు లేనట్లు ప్రభుత్వం భావించడం పొరపాటు.

క్రితం ఏప్రిల్ లో దక్షిణ మండలం సమావేశం జరిగినప్పుడు అల్పసంఖ్యాక భాషా వర్గాలపిల్లల చదువు విషయంలో దక్షిణాది రాష్ట్రాలు, రాష్ట్రాల పునర్నిర్మాణానికిపూర్వం (1956నవంబర్ 1) ఎలాంటి సౌకర్యాలుండేవో అవన్నీ పునఃప్రవర్తనం చేయాలని, ఆంధ్ర మద్రాసుల విషయంలో, 1953 అక్టోబరు 1 కి పూర్వం ఉన్న ఏర్పాటన్నీ ఉండాలని అంగీకరించారు. ప్రాథమిక విద్య మాతృభాషలో జరగాలని, తగినంత మంది పిల్లలు రాకపోయినా, ప్రభుత్వానికి తెలపకుండా క్లాసులు ఎత్తివేయరాదని, ఎక్కువమంది పిల్లలు వచ్చినచోట సౌకర్యాలు ఎక్కువ చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాలు ఎంతవరకూ సక్రమంగా అమలు జరుగుతున్నవో ఈ విద్యాసంవత్సరంలో ఎంతమంది తెలుగుపిల్లలకు ప్రవేశం లభించలేదో విచారించడం ధర్మం. ఆఖరికి 4, 5 తరగతులలో కూడా సీట్లు దొరకక తలిదండ్రులుపడే అవస్థ తెలియనిది కాదు.

ఇంతకూ విద్యా సౌకర్యాల విషయంలో కేవలం ప్రభుత్వాలను అని ప్రయోజనం లేదు. బొంబాయి, కలకత్తా, ఢిల్లీవంటి నగరాలలో రాష్ట్రేతరాంధ్రులు స్వయంగా ఉన్నత పాఠశాలలు నెలకొల్పుకొని తమపిల్లల విద్య విషయంలో శ్రద్ధ తీసుకొంటున్నారు. మద్రాసులో కేవలం నలభై ఎనిమిదహాయిస్కూళ్లు ఎంత మంది సంపన్న ఆంధ్ర కుటుంబాలున్నా సమష్టిగా ఇటువంటి ఏర్పాటు చేసుకొనడంలో ఆసక్తి చూపడం లేదు. ఇన్నాళ్ళు నగరంలో తెలుగు పాఠశాలలు తగినన్ని వుండటం చేత ఆ అవసరం కలుగలేదు. ఇకనైనా పరిస్థితులలో మార్పు గ్రహించి, స్వయంగా తమపిల్లల విద్యా సౌకర్యాభివృద్ధి కోసం పూనిక వహించి, విడివిడిగా కన్నా సమష్టిగా నిధి ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాలలో కనీసం ప్రాథమిక విద్యాలయాలనైనా నిర్వహిస్తే మంచిది. ప్రభుత్వం కూడా తగుపథంగా సాయపడవచ్చు.

పుల్లిపాయల వర్తకసంఘం

మద్రాస్, జూలై 19: పుల్లిపాయల వర్తకులు ఈమధ్య జరిగిన సమావేశంలో [illegible] కార్యనిర్వాహకులను ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ ఎస్. వి. స్వామి నాథపిళ్లై, ఉపాధ్యక్షులు: శ్రీ బి. నాగిరెడ్డి, కోశాధికారి: శ్రీ పి. వి. సంపత్, సంయుక్త కార్యదర్శి: శ్రీ సత్యనారాయణశెట్టి, కోశాధికారి: శ్రీ యల్. సుందరంపిళ్లై, సభ్యులు: శ్రీయుతులు టి. ముద్దులేటిరెడ్డి, కె. యం. జయవేలు మొదలియార్, యం. మాణిక్యవేలుశెట్టియార్, జి. వెంకటరమణప్పశెట్టి, పి. గోపాలమొదలియార్, పి. రత్నంపిళ్లై సన్సు, యం. పి. పిళ్లై, సి. యన్. యన్. స్వామి, ఎ. గోవిందపిళ్లై సన్సు, పి. యన్. సూర్యారావు, శ్రీ ఎ. కె. బాలసుబ్రహ్మణ్యం గౌరవ సలహాదారుగా నియమించారు.

గోదావరి ఆనకట్ట పునర్నిర్మాణ సమస్య

డా॥ కె. ఎల్. రావు, శ్రీ వెంకటకృష్ణయ్యల్ల భిన్నాభిప్రాయాలు

హైదరాబాద్, జూలై 19: గోదావరినదిపై ధవళేశ్వరంవద్ద ఆనకట్టకు ఆగుఅడుగుల ఎత్తు తలుపులు అనుకర్పడం మంచిదా? లేక ఇప్పటి ఆనకట్టకట్టి నందేళ్ళు మించిపోయినందున కొత్త ఆనకట్ట (బరాజ్) నిర్మించాలా అన్న మీమాంస మళ్లీ తలఎత్తింది.

నిన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన ఇంజినీరు శ్రీ యల్. వెంకటకృష్ణ అయ్యర్, పబ్లిక్ వర్క్సు శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ అబ్బాసీ, కేంద్ర జల విద్యుత్ మండలి సభ్యుడు డాక్టరు కె.యల్. రావు రివిన్యూబోర్డు సభ్యుడు శ్రీ రాజు గోదావరి ఆనకట్ట విషయంలో ఏమి చేయాలి అని ఆలోచించారు.

2 కోట్ల 20 లక్షలు మొదట్లో అనుకున్నట్లుగాక ఒకటిన్నర కోట్లలోనే ఇప్పుడు ఆనకట్టకు పైన ఆరు అడుగుల తలుపులు అమరుస్తే 20 వేల యకరాలకు చక్కగా నీరు ఇవ్వవచ్చునని డ్రాంగేట్లు ఏర్పాటు చేయవచ్చునని శ్రీ వెంకటకృష్ణయ్యర్ అభిప్రాయముగా తెలుస్తున్నది. వంద ఏండ్లక్రిందట కట్టిన ఈ ఆనకట్ట ప్రస్తుత స్థితి ఏమిటో కేంద్ర జల విద్యుత్ మండలి వారు పరిశీలన చేయించాలని అనంతరం ఆరు అడుగుల తలుపులు వుండాలా, కొత్త బరాజ్ లేక ఆనకట్ట వుండాలా అనేది ఆలోచించవచ్చును అని డాక్టరు కె. యల్. రావు తెలుపుతున్నట్లు తెలుస్తున్నది.

ఇప్పుడు ఆనకట్ట స్థితి ఎల్లావున్నదీ గోదావరిలో నీరుతక్కువగా వున్నదీ సాధ్యమగాక పోవచ్చు. ఆనకట్ట విషయము క్షుణ్ణంగా పరిశోధన చేసి ఏది శ్రేయస్కరమైన పథకమో దాన్నే చేబట్టాలని మంత్రి మండలి అభిప్రాయముగా వున్నది. ఏది ఏమైనా మళ్లీ ఇది మీ మీమాంసలో పడ్డది.

పోకిరీపాడు అసంభవం

(1 వ పేజీ తరువాయి)

బొంబాయి ప్రభుత్వమువారి అనుమతిని ఆంధ్ర ప్రభుత్వము పొందనవసరము లేదు. 1951 లో ప్రణాళికా సంఘం వారు వివిధరాష్ట్రాలమధ్య నీటిని కేటాయిస్తూ గోదావరిపై కృష్ణాపురం (ఇప్పుడు పోచంపాడు అనుకోండి) ప్రాజక్టుకు 27 యూనిట్లు, దేవనూరు ప్రాజక్టుకు 27 యూనిట్లు, పూర్ణా ప్రాజక్టుకు 27 యూనిట్లు కేటాయించారు. హైదరాబాద్ నుంచి మరాట్వాడా బొంబాయికిపోయిన మేరకు గోదావరిజలాల పంపకము సద్దుబాటుకు ఆంధ్రప్రభుత్వము సిద్ధముగానే ఉన్నది. ఇంతేకాక ఇప్పుడు పోచంపాడువద్ద ఆంధ్రప్రభుత్వము కట్టదలచిన ప్రాజక్టుకు 60 యూనిట్లకన్న ఎక్కువ అవసరంలేదు. పోచంపాడుకు ఆంధ్రకేటాయించిన నీటిలోనే ప్రాజక్టు కట్టుకోవడానికి, దానికి రెండవ పంచవర్ష ప్రణాళికలోనే ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసినప్పుడు మళ్ళీ ఇప్పుడు బొంబాయి అనుమతి ఎందుకో తెలియదు. ఈ విషయంలో ఆంధ్రరాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రులు ఇద్దరు మర్యాదగా సర్దుబాటు చేసుకుందామని బొంబాయి ప్రభుత్వముతో సమాలోచనలకు వెళ్లటం ఆంధ్రప్రభుత్వపు బలహీనతగాఎంచి వారు పేచీలకు సిద్ధమవుతున్నారని ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు. దర్యాప్తు పూర్తియితే పోచంపాడు ప్రాజక్టుకు పెంటనే కేంద్రము అనుమతించనిచో ఆంధ్రప్రదేశ్ ప్రజలలో హెచ్చు అసంతృప్తి చెలరేగగలదు. అంతేగాక వెనుకబడిన తెలంగాణా ఎడల ఆంధ్రప్రభుత్వము వారు తగు శ్రద్ధ వహించడం లేదనే అపోహనికుగూడా కారణమవుతుంది. ఈ సమస్యలన్నీ ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధులు వచ్చేనెల రెండవ వారములో ఢిల్లీ వెళ్లినప్పుడు కూలంకషముగా ప్రణాళికా సంఘమువారికి నచ్చచెప్పి ఆంధ్ర ప్రజాభిప్రాయాన్ని తెలుపగలరని ఆశించబడుతోంది.

భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి త్వరలో శిల్పులరాక

మరమ్మతు వ్యవహారాలు చూడటానికి తిరుపతి దేవస్థానం ఇంజినీర్ నియామకం

(స్వకీయ విలేఖరి)

భద్రాచలం, జూలై 18: రామాలయ గర్భాలయం మరమ్మతు వెంటనే ప్రారంభం కాగలదని తెలుస్తున్నది. శిల్పులు, స్థపతులు 20 కుటుంబాలవారు రాగలరని భావిస్తున్నారు. దేవాలయం మరమ్మతుల వ్యవహారాలు చూడడానికి గాను తిరుపతి దేవస్థానం సివిల్ ఇంజినీర్ శ్రీ బాలసుబ్రహ్మణ్యం అయ్యర్ గారిని భద్రాచలం దేవస్థానంలో నియమించారు. దేవాదాయశాఖ మంత్రి శ్రీ చంద్రమౌళి ఈ నెల 20 వ తేదీన ఇక్కడకు రానున్నారు.

కర్నూలు వాస్తవ్యులు శ్రీ కాసిరెడ్డి వెంకటరెడ్డిగారు ఆయిదు వేల రూపాయల విరాళమిచ్చారు. దానిమీద వచ్చే వడ్డీతో శ్రీరాములవారికి నిత్యం పూజకుగాను ఈ విరాళం ఏర్పాటు చేశారు.

ఆదోని వాస్తవ్యులు శ్రీ ఎ. వాచిని సోమప్పగారు పన్నెండు వేల రూపాయలు ఖరీదుచేసే ఒక జీపును శ్రీరామదేవస్థానంవారికి విరాళంగా స్వాధీన పరచారు.

తిరుపతి దేవస్థానంవారు లక్షా అరవై అయిదువేల రూపాయల ఖర్చుతో భద్రాచలంలో 36 గదులు సత్రం నిర్మాణానికి రెండర్లు పిలిచారు. వచ్చే శ్రీరామ నవమికి దాని నిర్మాణం పూర్తి కాగలదని భావిస్తున్నారు.

కాంగో: బెల్జియంకు ఫ్రాన్సు మద్దతు

(1 వ పేజీ తరువాయి)

అమెరికా "మెత్తబడి చప్పగా ఉండడం" ఫ్రాన్సుకు, అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు అసంతృప్తికరంగా వున్నదని వ్యవసాయకు సంబంధించిన వరాల వారం చెక్కు సమాచారాలు జరిపి కాంగోలో పరిస్థితి గురించి చర్చించింది.

బెల్జియన్ సైన్యాలు కాంగోనుంచి తరలిపోవాలనే టునీషియా తీర్మానాన్ని భద్రతా మండలిలో అమెరికా బలపరిచడం డిగాల్‌కు ఇష్టంలేదు. వోటింగ్ సమయంలో బ్రిటన్, ఫ్రాన్సులు తటస్థంగా వున్నవి. కాంగోలో బెల్జియన్ పౌరుల రక్షణకు బెల్జియన్ సైన్యాలు అక్కడ వుండడం అవసరమని డిగాల్ భావిస్తున్నారట.

బెల్జియమ్ ఫిర్యాదు

ఆయుధాలతో ఒక పోలీస్ నాకా కాంగోలోని మటాడీ రేవు చేరినవార అసత్యమని బ్రస్సెల్స్‌లోని పోలీసు రాయబారి ఖండించారు.

రేవు చేరినట్లు బ్రస్సెల్స్ రేడియో ప్రకటించిన వార్తను విదేశాంగశాఖ ధృవపరచలేకుండా వున్నది.

పోలీస్‌నాకా కాంగో రేవు చేరినందుకు బెల్జియమ్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితికి నిరసన తెల్పింది. రేవుప్రాంతి మంతటిలో పరిస్థితి మహాకల్లోలంగా వుందని, తిరుగుబాటుచేసిన సైనికుల ఆధీనంలో ఆ ప్రాంతంవున్నదని బెల్జియమ్‌ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

థిస్విల్లీలో సమితి సైనికుల హత్య?

థిస్విల్లీలో కాంగోసైనికులు సమితి సైనికులపై కాల్పులుజరుపగా ముగ్గురు సైనికులు బహుశా మరికొందరు మరణించినట్లుగా ప్రచారమైన వార్త లినకు అధికారికత్వ ఏమీ అందలేదని ఐక్యరాజ్యసమితి సహాయ ప్రధానకార్యదర్శి శ్రీ రాల్ఫ్‌బంచ్ 18 వ తేదీన సమితి ప్రధానకార్యాలయానికి తెలియపరిచారు.

కాంగోనుంచి విడిపోయిన కాటాంగా, తమ స్వతంత్ర ప్రతిపత్తిని 48 గంటలలోగా గుర్తించవలసినదని ఐక్యరాజ్య సమితిని నిన్న అర్థించింది. సమితి దానికి సమాధానం పంపింది. జవాబు ధోరణి తెలియలేదు.

కన్నబిడ్డల్ని చంపుకున్న తల్లి

కేసును సెషన్సుకు పంపుమూ మేజిస్ట్రేటు తీర్పు

నిడుబోలు; జూలై 14;— పొన్నూరు రెండవజానా జుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీకె. గోపాలగారు శ్రీమతి తిరివీధుల లక్ష్మి (నిడుబ్రోలు) కేసు తీర్చి చెప్పిగుంటూరుజిల్లా సెషన్సు కోర్టు విచారణకు పంపారు.

పౌనిక్యూషనతరంప్రకారం ముద్దాయి లక్ష్మి పేదరికం, ఆకలి వల్ల మే 20-వ తేదీరాత్రి తన ఇద్దరు కుమారైలు శేషమ్మ, రాజేశ్వరిలను, కుమారుడు సుబ్బారావును నూతిలో పడవేసి చంపివేయటానికి ప్రయత్నించింది. కాని దోవను పోతున్నవారు వెంటనే ఆమెను రక్షించి, మూడుశవాలను బయటికి తీశారు. ముద్దాయి నేరాలను అంగీకరించింది. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. హనుమంతరావు కేసు దర్యాప్తుచేసి, ఛార్జి దాఖలుచేశారు. (స్వ. వి.)

క్యూబా అమెరికా వివాదం

ఆర్జెంటినా, ఈక్వెడార్ల ప్రతిపాదన

సమితి కార్యాలయం, న్యూయార్క్, జూలై 19. అమెరికా క్యూబా దేశాలమధ్య నలుగుతున్న ప్రస్తుత వివాదాన్ని దక్షిణ అమెరికా రాజ్యాల సంస్థకు నివేదించాలని అర్జెంటైనా ఈక్వెడార్ లు భద్రతామండలిని కోరాయి.

అమెరికా మినహా మిగతా రాజ్యాలన్నీ ఈ వివాదం జోలికి పోకుండా వెలుపల ఉండవలసినదిగా 11 మంది సభ్యులుగల లాటిన్ అమెరికా మండలి ప్రతినిధులు కోరారు.

యోగానికి పంపుతామంటూ సోవియట్ యూనియన్ ఇటువలచేసిన ఒక ప్రతిపాదనను పురస్కరించుకొని లాటిన్ అమెరికాప్రతినిధులు పై అభ్యర్థనచేశారు.

అమెరికా తమపై ఆర్థిక దురాక్రమణను చేసిందని టర్రోపిస్తూ క్యూబా పంపిన ఫిర్యాదును విచారించటంకోసం భద్రతామండలి ప్రత్యేక సమావేశం జరిపినప్పుడు అర్జెంటైనా, ఈక్వెడార్ల తీర్మానం ప్రతిపాదించబడింది.

బెల్జియనుల సైనికచర్య

కాంగోలోని 20 ప్రధాన ప్రాంతాలు బెల్జియమ్‌దళాల పరంలో వున్నవి. బెల్జియంగాలోని కొన్ని రాష్ట్రాలు వారి అధీనంలోనే వున్నవి. ఓరియంటల్ రాష్ట్రంలో చిక్కులలో వున్న బెల్జియన్ పౌరులను రక్షించేందుకు ఇంకా తీవ్రమైన చర్యలు తీసుకొనేందుకు వారు సమాయత్తమవుతున్నారు.

సమితికి చెందిన ఇథియోపియన్ సైన్యాలు కొన్ని నిన్న స్టాన్లీవిల్లీ చేరినవి.

థిస్విల్లిలో కాంగో సైనికులకు, బెల్జియన్ ఆఫీసర్ల కుమ్మక్కు సంఘర్షణలు జరగగా శాంతి స్థాపించేందుకై సమితి అధ్వర్యాన మొరాకో దళాలు వెళ్ళినవి.

సోవియెట్ రాయబారికి పిలుపు

బెల్జియమ్‌లోని సోవియెట్ రాయబారి శ్రీ అఫనాస్యేవ్‌ను సోవియెట్ ప్రభుత్వం మాస్కోకు పిలిపించినట్లు బెల్జియమ్ ప్రభుత్వ రేడియో ప్రకటించింది.

క్యూబాపై తగు మద్దతు రష్యా ప్రకటన

సమితి కార్యాలయం జూలై 19: తన శక్తి సామర్థ్యాలపట్ల విశ్వాసం ఉన్నందువల్ల సోవియట్ యూనియన్ క్యూబాకు తగినంత మద్దతు ఇస్తుందని టాస్ వార్తాసంస్థ ప్రచారంచేసిన ప్రకటనలో రష్యా పేర్కొన్నది.

లేఖలు

దేవాలయాల భూములు: బంజర్ల పంచిణీలు

ఆర్యా, భారతీయ సంస్కృతికి, ధర్మమునకు దేవాలయములు ప్రధాన కేంద్రములు. ఇట్టి దేవాలయములకు ప్రధానమైన ఆదాయము వచ్చేది (ఏ తిరుపతి వంటి మహాక్షేత్రములకోసం) భూములనుండిమాత్రమే. ఇప్పటి పరిస్థితులలోనే అనేక దేవాలయములకు వాటి ఆదాయము, ఉత్సవములు వగైరాలకు సరిపడునంతలేదు సరికదా చిల్లరకు మరమ్మతులకు కూడా మిగలడం లేదు. పైగా అనేక చోట్ల కొంతమంది స్వార్థపరులు, రాజకీయములాలకు చెందినవారు ట్రస్టీలుగా, ఎగ్జిక్యూటివు ఆఫీసర్లుగా, నియమింపబడి ధర్మాదాయ దేవాలయములను దుర్వినియోగము చేస్తున్నారు. కొన్నిచోట్ల వీరు కొలుదార్లలో లాలూచి అయి దేవాలయ భూములను తక్కువ కవులుకు ఇవ్వడము, కొన్నిచోట్ల పాట పెట్టినట్లయితే కొందలు కొలుదారు ఎక్కువ పాట పెట్టి భూమిని చేజిక్కించుకొని తరువాత తాసిల్దారువద్ద పిటిషను పెట్టుకొని ఇప్పుడున్న కొలుదారిచట్టము దృష్ట్యా తగ్గించుకొనడము వంటివి అనేకము జరుగుచున్నవి.

ఇట్టి తరుణంలో పంటలో 25% మాత్రమే కవులుగా నిర్ణయించే ఈ కొలుదారీచట్టము దేవాలయ భూములపై వర్తింపజేసినచో చెట్టులూ దేవాలయములను పాడుపెట్టినట్లే కాగలదు. ఏ కొద్ది మంది బుద్ధిమంతులో మినహా కొలుదార్లు ఈ చట్టమును ఆసరాగా తీసికొని అవినీతికి పాల్పడి 80 బస్తాలు పండినా 10 బస్తాలే పండినవని అందులో 25% కవులు చెల్లించవచ్చును. ఏ పరిస్థితిలోనైన దేవాలయములో నున్న దేవుడు వ్యవసాయము స్వయముగా చేయడని తెలుసునుగదా!

ఏది ఏమైనా దేవాలయభూములపై మాత్రము ఈ చట్టము ఎట్టిపరిస్థితులలో కూడ వర్తింప చేయకూడదు."

డా॥ ఆర్. శ్రీనివాసాచార్య తెనాలి.

* * *

దేవాలయ భూముల కౌలు

ఆర్యా, మనదేశము మతి ప్రసక్తిలేని రాజ్యమైనా, దేవాలయ సక్రమపాలన, పోషణాదులకు ప్రత్యేక శాసనములుండి యీ శాఖ ప్రత్యేక మంత్రి పాలనలో నున్నది, దేవాలయములు, మఠములు మెండైన వాని అభివృద్ధికి వానికి వచ్చు ఆదాయములన్నుండి, అవి తక్కువగా వున్నవి వాటికి ఆదాయము పొంది, చేటివరకు యీ శాఖవారు అభివృద్ధి సరచుచున్నారు. తిరుపతి మహాక్షేత్రమువంటిచోట్ల వచ్చే ఆదాయములో మిగులు ద్రవ్యము విద్య, వైద్య, యాత్రికాది సౌకర్యములకు వినియోగించుచున్నారు.

దేవాలయముల భూములు పైచేటుగాక, పల్లికు పేలములలో కవుళ్ళకిస్తారు. బాగుగా ఆలోచించియే కవులు దార్లు పాడుకొను అవకాశముండును. ఈ భూములను కవులుదారీ చట్టములో మినహాయించనచో, దేవాలయముల నిర్వహణ భారము మిక్కిలి కష్టతరమగును, అట్టి దేవాలయముల కన్నిటికి ప్రభుత్వమే చేటు సాయపడవలసి వచ్చును. దేవాలయ భూములు ప్రతిచోటను కవుళ్ళకిచ్చుచున్నారుగాని సాధారణముగా ధర్మకర్తలు స్వంత వ్యవసాయము సాగించుట కానిపని. బహిరంగ వేలములో సక్రమముగ కవుళ్లు యియ్యబడుచున్నవి. అదాయము లెగ్గినపుడు రాబోవు గ్రాంటు సహాయముల ఆవశ్యకతము గమనించియైనను దేవాలయ భూములను చట్టమునుండి మినహాయింపదగి యున్నది. దేవాలయ అభివృద్ధి నిరోధక మీసర్చిరను అపవాదమును యేపార్టీ హారుగాని చేయవద్దని సలహా. ఎలన, వానిలో మిగిలే ద్రవ్యము ఎట్లును ప్రభుత్వమునకు ఉపయోగించుచునే యున్నది. కవులు దార్లకు సర్కారు భూములను చౌకగా నిచ్చు నేర్పాటు చేయవచ్చును.

—కొత్తభావయ్య చౌదరి,
(సంగం జాగర్లమూడి)

* * *

బంజర్ల పంచిణీసమస్యలు

ఆర్యా, బంజర్ల పంచిణీ సత్వరముగా చేయవలెనని ఆంధ్ర ప్రభుత్వము జిల్లా అధికార్లకు ఆజ్ఞలు పంపించినట్లు రివిన్యూ మంత్రిగారు చెప్పియున్నారు. చాలా సంతోషకరమైన వార్త. ప్రభుత్వమువారి సద్భావమును సానుభూతి హృదయముతో అమలుజరిపి ప్రజలకు సహాయముచేయవలసిన బాధ్యత ఉద్యోగస్థులమీద నున్నది. దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుతగిలినట్లు ఉద్యోగస్థులు అనవసరమైన ఆటంకములు కలిగించకుండుగాక!

బ్రిటిషు పరిపాలనలో యుద్ధకాలములందు 'అధికోహార ఉత్పత్తి కార్యక్రమము' ననుసరించి అనేక ప్రదేశములందు హరిజనులు బంజర్లనాక్రమించి, బాగుచేసి వ్యవసాయము చేసికొని జీవించుచున్నారు. ఆ భూములు ప్రభుత్వానికిగాని, గ్రామాలకుగాని ఏవిధముగాను పనికిరావు. అట్టి భూములను దున్నే హరిజనులపై ప్రతీసంవత్సరం భరింపరాని పెనాల్టీలు వేయుచున్నారు. ఆ భూముల కెప్పటికీ నా ప్రభుత్వము పట్టాలిచ్చెదరనే ఆశతో హరిజనులు తమ సర్వస్వమును తెగనమ్మి పెనాల్టీలు కట్టుకొనుచున్నారు.

భూమిని దున్ని ప్రతిశీ హరిజనులకు బంజర్లు ఇవ్వనందునను, వారి ఆక్రమణలో నున్న వాటిపై విపరీతమైన పెనాల్టీలు వేయుచున్నందునను, వారు బాగుచేసి పండించుకొనుచున్న భూములు నష్టపడుట రాజకీయ భాగీదారులకిచ్చుట చేతను అమాయకులైన హరిజనులకు కొన్నిగ్రామాలు వ్యతిరేకులుగా కేయుటకు కొన్ని రాజకీయపార్టీలు ప్రయత్నించుచున్నవి. బంజర్ల నివ్వని ప్రభుత్వము మనకు భూములను పంచి ఇచ్చుటకల్లయని అమాయక హరిజనులు భావించుటలో పొరబాటులేదు. బూదాపట్టిన రివిన్యూబోర్డు వారి పాత నిబంధనలకు స్వస్తిచెప్పి, గ్రామ కరణములు వ్రాసియుంచిన తప్పులెక్కలను తొలగించి, బంజర్ల నన్నిటిని హరిజనులకు త్వరలో నివ్వవలెను.

మాము రామమూర్తి (అధ్యక్షుడు, తూ॥ గో॥ జిల్లా ఆది ఆంధ్రసంఘము.)

* * *

బంజరుగా మారిన సాగుభూమి

ఆర్యా, దేశములో అతి కాహాళీతో తృప్తికై అనేక పథకములు రూపొందించిఅమలుజరిపించుచున్నది ప్రభుత్వం. సాగుకు లాయకైన బంజర్లు పేదలకు పంచుటద్వారా సాగుక్రిందకు తీసుకురాబడి ఆహారధాన్యములు పండుచున్నవి. ఇదే విధముగా "హరిజన సంక్షేమశాఖ" వారి పుణ్యమా అంటూ అనేకఎకరములు సాగుబడిక్రిందగల సారవంతమైన భూములు బంజర్లుగా మారిన సందర్భములు గలవు.

ఉదాహరణకు గుంటూరుజిల్లా, పెదగోలుతాలూకా సందిపాడు గ్రామము గుండ్లకమ్మనదియొడ్డునగలదు. 1947 లో గుండ్లకమ్మనదికి ప్రమాదకరమైన వరదలు సంభవించిన కారణముగా హరిజనులు ప్రస్తుత నివాసస్థలములనుండి లేచి దేశాలచోట గుండ్లకమ్మనదికి దూరప్రదేశమున నివసించవలయునని నోర్కొని, ఇండ్లస్థలములు యిప్పించవలయునని "హరిజన సంక్షేమశాఖ" వారిని అర్థించిరి. శాఖాధికారులనుండి దరఖాస్తులు మూడేళ్ళకుగాని బయల్వడలేదు. సదరుభూమికి ప్రభుత్వమువారు ఎకరములకు రు 10,000 లు పట్టపరిహారము నిర్ణయించి కోర్టులో డిపాజిటు చేయుచున్నారు. పుత్రిర్వులు కౌబడిన తరువాత హరిజనులు పేస్థలమునందు ఇండ్లు నిర్మించుకొను పథకమును విర

ఆగస్టు 17 న గారీ పవర్సు విచారణ

టోక్యో, జూలై 18: అమెరికా యు-2 గూఢచారి విమాన పైలటు ఫ్రాన్సిస్ పవర్స్ ఆగస్టు 17 న టోకియో కమ్యూనిస్టు కోర్టులో నిందితుడి కిందట లో విచారణకు బయలుదేరుతారు. టోకియోలోని 'టాస్' ప్రకటించింది. మే 1 న సోవియట్ యు-2 విమానాన్ని కమ్యూనిస్టు పక్షగాలిక సంగతి పాలకులు పలకక, ప్రాణభీతి పవర్స్ గూఢచారి కిందకు జరిపినట్లు ఆరోపించబడ్డాడు.

ఆంధ్రా యూనివర్సిటీ

ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల కోర్సు

1960-61 అకాడెమిక్ సంవత్సరం నుంచి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల కోర్సు జరుపబడును.

కులపతి.

తెండరు నోటీసు

ఈ క్రింద పంతకము చేసిన వారిచే గాని, వారి అధికారము పొందినవారి చేతగాని ఈ క్రింద పేర్కొనబడిన పనులకు 9-8-60 తేదీ సాయంత్రం 5 గంటల కరకు సీలు చేయబడిన టెండర్లు తీసుకొనబడును. ఆ టెండర్లు అదే తేదీ సాయంత్రం 4-30 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. నిర్ణీత కాలములో వచ్చిన టెండర్లు నిరాకరించబడును.

పనులు: రెవ్వే స్టేషన్ రోడ్డు మార్గములో అభివృద్ధి చేసిన స్థానాల ప్రకారం 33 కాలువలు తగినట్లు నిర్మించుట.

ఎస్టిమేటు: రూ. 1,18,615/-

డిపాజిటు: రూ. 6,000/-

టెండరు షెడ్యూలు తగినట్లు ఆఫీసు ఫీజుతో రూ. 1/- చెల్లించి ఆఫీసు పని చేయు వేళలలో పొందవచ్చును.

కమీషనరు,
తెనాలి మునిసిపాలిటీ,
తెనాలి, గుంటూరుజిల్లా.

సాంకేతిక విద్యాశాఖ

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

కాకినాడ, ఆంధ్ర పాలిటెక్నిక్‌కు అనుబంధముగా నున్న ఇండస్ట్రియల్ స్కూలులో ప్రవేశములు:

ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడకు అనుబంధముగా నున్న ఇండస్ట్రియల్ స్కూలులో గల ఈ క్రింది క్రాఫ్ట్స్ సెర్టిఫికేటు కోర్సులలో 1960-61 వ సంవత్సరములో ప్రవేశించుటకు అర్హత గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

కోర్సు పేరు:

1. ఆటో బాడీ బిల్డింగ్
2. అర్క్ & గ్యాస్ వెల్డింగ్
3. ఎలక్ట్రికల్ వైరింగ్
4. టేలరింగ్ పని

కాల పరిమితి 2 ఏండ్లు.

5. కర్రడంగరు, కాబినెట్ తయారు
6. జనరల్ మెకానిక్స్

కాల పరిమితి 3 ఏండ్లు.

అర్హతలు: III ఫారము లేక VIII స్టాండర్డు పరీక్ష కావలెను.

కనీస విద్యార్హతలు: తేది 1-7-60 నాటికి 14 ఏండ్లు నిండి యుండవలెను. అదేతేదీకి 21 యేండ్లునిండియుండరాదు. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు కులముల వారికి మాత్రం యేండ్లున్నూ కనుకబడిన తరగతుల వారికి ఒక యేడాదియు వయోపరిమితి పొడిగింపబడును.

ఈ క్రింద తెలియపర్చిన వివరములతో 26-7-60 తేదీనగాని లేక అంతకు ముందుగానగాని, ప్రిన్సిపాల్, ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడవారికి వ్రాసిన దరఖాస్తులు చేరునట్లు పంపవలెను.

దరఖాస్తు వెంట, 4, 7 (ఎ) మరియు 9 అంశములకు నిదర్శనముగా తగిన సర్టిఫికేట్లు కాపీలు పంపవలెను.

1. అభ్యర్థి పూర్తి పేరు, (పెద్ద అక్షరములలో.)
2. అభ్యర్థి పోస్టల్ అడ్రసు.
3. తండ్రి/తల్లి లేక బాధకుల పేరు, అడ్రసు, ఉద్యోగము.
4. పుట్టిన తేదీ (క్రైస్తవశకము ప్రకారము తేదీలలో చెప్పవలెను) వయస్సు యేండ్లు, నెలలు, (దాఖలాలు చూపవలెను.)
5. అభ్యర్థి చెందిన జిల్లా పేరు.
6. మాతృభాష.
7. (ఎ) మతము.
   (బి) అభ్యర్థి, షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగ మరియు కనుకబడిన జాతులకు చెందినవారైనచో, అందుకు తగిన దాఖలాలు చూపవలెను.
8. చదువుదలచిన కోర్సు.
9. అభ్యర్థి పాఠశాల ఉత్తీర్ణత విద్యార్హతలు (దాఖలాలు చూపవలెను.)
10. క్రీడలలో నేర్పు.
11. అభ్యర్థి తెలుపదలచిన బుతగ విషయము.

.....

సేమన్.....దరఖాస్తుదారుని సంతకము.
తేదీ.....

పైన తెలిపిన వివరములన్నియు నాకు తెలిసినంత వరకు క్రమమైనవి-వాస్తవమైనవి.

స్థలం.....
తేదీ.....

తండ్రి/పోషకుడు.

ప్రిన్సిపాల్,
డిపార్టుమెంటు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాదు.

సమ్మెకాలంలో దౌర్జన్యాలకు, విద్రోహానికి పాల్పడ్డవారిపై కఠిన చర్యలు

శిక్షలు పడ్డ ఉద్యోగులకు ఉద్వాసన

రాష్ట్రాలకు కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం సూచనలు: మామూలుగా సమ్మెలో పాల్గొన్నవారిపట్ల ఔదార్యం

న్యూఢిల్లీ, జూలై 18: సమ్మెలో పాల్గొన్న కేంద్ర ఉద్యోగులపట్ల అవలంబించాల్సిన వైఖరిగురించి రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం ఒకసర్క్యులరు పంపినట్లు తెలిసింది. సమ్మెలో పాల్గొన్న మొత్తం 2½ లక్షలమందిలో కొద్దిమందుమాత్రమే పై మాత్రం "దౌర్జన్యం, విధ్వంసకచర్యలు, రెచ్చగొట్టటం, అక్రమ ప్రవర్తన నేరారోపణలు" చేసి తీవ్రచర్యలు తీసుకుంటారు. ఇప్పటికి శిక్షలుపడిన 250 మందిని తిరిగి చేర్చుకోరు.

ప్రభుత్వం పంపిన సర్క్యులరులో ఇప్పటికి వివిధ న్యాయస్థానాలు శిక్షలు విధించిన సందర్భంలో న్యాయరీత్యా ముందు జరుగవలసిన పనులు జరుగుతాయి. అర్డినెన్సులోని 5-వ సెక్షను (సమ్మెకు ప్రోత్సాహంఇచ్చిన నేరం) ప్రకారమున్నూ, అర్డినెన్సులో సంబంధంలేకుండా ఇతర చట్టాల పనులనుగురించిన్నీ, అరెస్టయినవారివిషయంలో కూడా న్యాయశాస్త్రరీత్యా జరుగవలసిన కార్యకలాపాలు అన్నీ కొనసాగుతాయి. పోతే ఇక తదిమావారి విషయంలో మాత్రం ఆయా శాఖల అధిపతులను స్వేచ్ఛనిచ్చారు.

శేషలం సమ్మెలో పాల్గొన్న నేరానికి కాకుండా శిక్షలు పొందిన అరెస్టయిన వారినందరినీ తిరిగి చేర్చుకోవచ్చని, ఒకవేళ ఏ శిక్ష అయినా అవసరమయితే జానిని ఆయా శాఖల అధిపతులే విధించవచ్చని సర్క్యులరులో పేర్కొన్నారు. ఇతర నేరాలేవీ చేయకుండా కేవలం పనికి గైరుహాజరయి తిరిగి చేరినట్లయితే వారిపై ఎట్టి ఆరోపణలు పెయ్యవద్దని కూడా సలహా నిచ్చినట్లు తెలిసింది.

వేతనసంఘ సిఫారసుల ప్రాతిపదికపై సవరించిన క్రొత్త జీతాల స్కేళ్లు త్వరలోనే ప్రకటిస్తారని భావించుకుంటున్నారు. ఈ స్కేళ్లు సమ్మె ప్రారంభానికి ముందు సూచించిన స్కేళ్లకంటె కూడా ఇంకా ఉదారంగా వుండగలవని తెలిసింది.

కేంద్ర ఉద్యోగుల సమ్మె విరమణ అనంతరం ఏర్పడిన పరిస్థితిని గురించి మంత్రివర్గ ఉపసంఘం నేటి ఉదయం పరిశీలించినట్లు తెలిసింది. అయితే వివిధ సమస్యలమీద నిర్ణయం తీసుకోవటం ప్రధాని శ్రీ నెహ్రూ 20 వ తేదీన అస్సాం పర్యటన ముగించుకు తిరిగి వచ్చేవరకు జరగదు.

ఇది ఇలా వుండగా, సమ్మె సందర్భంలో అరెస్టయిన వారి విషయంలో వ్యవహరించాల్సిన తీరుగురించి, అసలు సమ్మె విరమణకుముందే, ఆయారాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం తన స్వేచ్ఛనిచ్చింది. కేవలం సమ్మెలో పాల్గొన్నవారిపట్ల అయితే ఉదారంగా వ్యవహరించమని, (విధ్వంసక చర్యలు, ప్రయత్నాలు, వగయిరా జరిపినవారుమినహా) సూచించినట్లు తెలిసింది. పనులో తిరిగి చేరుతున్న వారి విషయంలోకూడా ఆయాశాఖల ప్రధానాధికారులకు తగు స్వేచ్ఛనిచ్చినట్లు, అయితే మున్ముందు తీసుకోగల క్రమశిక్షణా చర్యలకులోబడి పనిలో చేరవలసి వుంటుందని నిబంధనకి వారు తెలియజేయాలని ఆదేశించినట్లు తెలిసింది. అయితే ఇది శాఖాలికంగా తొలగింపబడిన వారికి, పూర్తిగా తీసివేసిన వారికి వర్తిస్తుందో లేదో స్పష్టం చేయలేదు.

ఇప్పుడు ప్రభుత్వం ఎదుర్కొనే సమస్యలలో క్రమశిక్షణా చర్యలు తీసుకోబడిన సమ్మెదారులు, అరెస్టయిన 18 లేలమంది, ప్రభుత్వ సిబ్బంది సంఘాలకు గుర్తింపు కొనసాగించటం, సమ్మె ప్రారంభంలో సమ్మె జాయకులకు ప్రభుత్వం మాచి ఇచ్చిన రాలీపత్రం, మొదలైనవి వున్నాయి.

ప్రభుత్వానికి ప్రతీకారభావాలు లేవని, ఇది తమ విజయమని ప్రభుత్వం భావించటంలేదని, అయితే ఈ సమ్మె అనేది నిజంగా రాజకీయమని, చాలా తీవ్రమయిన విషయంగా ప్రభుత్వం భావిస్తోందని, కేంద్ర మంత్రివర్గ ప్రకటన తెలుపుతున్నది. సమ్మె జయప్రదమయినట్లు కేవలం ప్రభుత్వం భావించి వుండేదనికూడా ప్రభుత్వం అభిప్రాయపడింది.

సమ్మె విషయంలో ప్రభుత్వం ఎంత ఖండితంగా, స్థిరవైఖరించిందో అంత గట్టిగానే సమ్మె జాయకులు, ఉద్యోగస్తులపట్ల వ్యవహరించాల్సిన తీరుగురించి, అసలు సమ్మె విరమణకుముందే, ఆయారాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర తన స్వేచ్ఛనిచ్చింది. కేవలం సమ్మెలో పాల్గొన్నవారిపట్ల అయితే ఉదారంగా వ్యవహరించమని, (విధ్వంసక చర్యలు, ప్రయత్నాలు, వగయిరా జరిపినవారుమినహా) సూచించినట్లు తెలిసింది. పనులో తిరిగి చేరుతున్న వారి విషయంలోకూడా ఆయాశాఖల ప్రధానాధికారులకు తగు స్వేచ్ఛనిచ్చినట్లు, అయితే మున్ముందు తీసుకోగల క్రమశిక్షణా చర్యలకులోబడి పనిలో చేరవలసి వుంటుందని నిబంధనకి వారు తెలియజేయాలని ఆదేశించినట్లు తెలిసింది. అయితే ఇది శాఖాలికంగా తొలగింపబడిన వారికి, పూర్తిగా తీసివేసిన వారికి వర్తిస్తుందో లేదో స్పష్టం చేయలేదు.

ఇప్పుడు ప్రభుత్వం ఎదుర్కొనే సమస్యలలో క్రమశిక్షణా చర్యలు తీసుకోబడిన సమ్మెదారులు, అరెస్టయిన 18 లేలమంది, ప్రభుత్వ సిబ్బంది సంఘాలకు గుర్తింపు కొనసాగించటం, సమ్మె ప్రారంభంలో సమ్మె జాయకులకు ప్రభుత్వం మాచి ఇచ్చిన రాలీపత్రం, మొదలైనవి వున్నాయి.

ప్రభుత్వానికి ప్రతీకారభావాలు లేవని, ఇది తమ విజయమని ప్రభుత్వం భావించటంలేదని, అయితే ఈ సమ్మె అనేది నిజంగా రాజకీయమని, చాలా తీవ్రమయిన విషయంగా ప్రభుత్వం భావిస్తోందని, కేంద్ర మంత్రివర్గ ప్రకటన తెలుపుతున్నది. సమ్మె జయప్రదమయినట్లు కేవలం ప్రభుత్వం భావించి వుండేదనికూడా ప్రభుత్వం అభిప్రాయపడింది.

సమ్మె విరమణ అనంతరం ఏర్పడిన పరిస్థితిని గురించి మంత్రివర్గ ఉపసంఘం నేటి ఉదయం పరిశీలించినట్లు తెలిసింది. అయితే వివిధ సమస్యలమీద నిర్ణయం తీసుకోవటం ప్రధాని శ్రీ నెహ్రూ 20 వ తేదీన అస్సాం పర్యటన ముగించుకు తిరిగి వచ్చేవరకు జరగదు.

ఇది ఇలా వుండగా, సమ్మె సందర్భంలో అరెస్టయిన వారి విషయంలో

సామర్లకోట పురపాలక సంఘానికి ప్రభుత్వ తాఖీదు

అధికారదుర్వినియోగం జరిగినట్లు ఆరోపణ

సామర్లకోట, జూలై 17: సామర్లకోట పురపాలక సంఘంలో అధిక సంఖ్యాక వర్గంగా ఉన్న కమ్యూనిస్టు సభ్యులు పార్టీ ప్రయోజనాలకోసం అధికారాన్ని దుర్వినియోగంచేసి, పురపాలకసంఘాల చట్టంలోని నిబంధనలను అతిక్రమించారని ఆరోపిస్తూ, సంజాయిషీ చెప్పవలసిందని రాష్ట్రప్రభుత్వం తాఖీదు పంపింది.

ఈ పరిపాలనలో శాసనంలోని 41 (1) కింద శ్రీంధ పురపాలక సంఘాన్ని ఒక సంవత్సరంపాటు దేనుకు రద్దు చేయరాదో, తాఖీదు అందిన తేదీ లగాయతు 30 రోజులలోగా తెలియజేయాలనికూడా ప్రభుత్వం పేర్కొన్నది.

ప్రభుత్వం చేసిన ఆరోపణలు: "పురపాలక సంఘం బుద్ధిపూర్వకంగా, ప్రతిపక్ష సభ్యుల వార్డులలో ప్రాథమిక పథకాలు కలిగించటంపట్ల కూడా అశ్రద్ధ చూపించింది. ఈ వార్డులలో జరగాలని కమీషనర్ సూచించిన పనులు పెట్టుబడి పనులను మినహాయించింది. పురపాలక సంఘాధ్యక్షునికి అనుకూలురుగా ఉంటే ఇద్దరు సభ్యుల వార్డులలో రెండు తప్ప మిగతా పనులన్నీ చేయించింది."

ఈ పురపాలక సంఘం కూడాలలో ప్రారంభించిన మొత్తం 11 పనులలో (రు. 28,215 ఖర్చు కాగల పనులు) రెండు పనులు మాత్రమే (రు. 530 ఖర్చు కాగల పనులు) ప్రతిపక్ష సభ్యుల వార్డులకు సంబంధించినవి. పురపాలక సంఘం పక్షపాతం, పార్టీ అభిమానంతో మెడిసిన పైఖరి ఈ చర్యవల్ల కూడా చూపించబడుతోంది.

"రు. 1000, అంతకు తక్కువ ఖర్చు అయ్యే పనులను పురపాలక సంఘం తమకు కాంట్రాక్టర్లు సంఘం, ఇద్దరు కాంట్రాక్టర్లకు మాత్రమే అప్పగిస్తూ, పక్షపాతం చూపుతోంది. వీరిద్దరు పురపాలక సంఘాధ్యక్షుని వర్గానికి చెందిన వారు. అంతే కాక జరుగవలసిన పనులను విభజించటం లేదు. సమాజిక కాంట్రాక్టర్లు 16 మంది ఉండగా, ఇద్దరికి మాత్రమే పనులు అప్పగించటం పురపాలకసంఘం పక్షపాతానికి నిదర్శనం.

"రాజమండ్రి ప్రభుత్వ న్యాయవాది ఇచ్చిన సలహాను పెడచెవిని పెట్టి, సివిల్ కోర్టులలో జిల్లా మున్సబులు ఇచ్చిన తీర్పులపై అప్పీళ్లుచేసి పురపాలక సంఘం నిధులను వృథాగా ఖర్చుచేయటం జరిగింది."

"పురపాలక సంఘాధ్యక్షుడు న్యాయవాదిగానూ, ఎనిమిదిమంది కాన్సిలర్లు కార్యవర్గ సభ్యులుగాను వ్యవహరిస్తున్న డి. ఎస్. ఎ. కార్మిక సంఘం, కమీషనర్ అనుమతి నిరాకరించిన పాడుట కూడా భవనాల నిబంధనలను అతిక్రమించి ప్రహరీగోడ, షెంకుటిట్లు నిర్మించింది. ఆ తరువాత కమీషనర్ ఆక్షేపణలను పడగొట్టించేందుకు పూనుకోగా, కార్మిక సంఘం విజ్ఞప్తి పై పురపాలక సంఘాధ్యక్షుడు ఈ విషయాన్ని పురపాలక సంఘం ముందు ఉంచారు. ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించినా పురపాలక సంఘం అస్పష్టమైన తీర్మానాన్ని ఆమోదించింది. కార్మిక సంఘ భవనాన్ని కమీషనర్ పడగొట్టించ కుండా నిరోధించేందుకు, కాలయాపన చేయడానికి మాత్రమే ఈ తీర్మానం ఉద్దేశింపబడింది." (స్వ. వి.)

చిత్రకూటం

హైదరాబాద్, జూలై 18: భద్రాద్రి ఆలయం అభివృద్ధి విషయంలో ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఈ క్రింది విషయాలు కూడా తమ నివేదికలో పొందుపరిచారు

'చిత్రకూటానికి ఎదురుగా వున్న ఖాళీ స్థలంలో ఇప్పుడు పాటక చేరీలు జరుగుతున్నాయి. చక్కని కాలక్షేపము జరుగుటకు వీలుగా ఇక్కడ ఒక మంటపాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. చిత్రకూటాన్ని చక్కని మందిరముగా మార్చాలి. ఆలయాని కంతకు నాలుగువైపుల నాలుగు గోపురాలు మాత్రమే వుండాలి. ప్రధాన ద్వారాని కెదురుగా రాజ గోపురాన్ని నిర్మించాలి. భద్రగిరిపై చక్కని పుష్కరిణి నిర్మించాలి. యాత్రికులకు సత్రాలు కట్టించాలి. స్వామివారి కల్యాణోత్సవానికి రమ్యమైన కల్యాణ మండపాన్ని నిర్మించాలి. యాత్రికులదగ్గర డబ్బు పుచ్చుకొని భోజనము ఫలహారము పెట్టే వసతిని దేవస్థానమువారు కల్పించాలి."

"ఏమిచేసినా ఈ ఆలయ పవిత్రతను సంప్రజాయాన్ని కేవస్థానము వారు కాపాడాలి. భారత దేశములోని ఇతర ఆలయాలకు ఇది ఆదర్శ దేవాలయం కావాలి."

తంతి, తపాలా, టెలిఫోన్ వార్తలపై నిషేధం రద్దు

న్యూఢిల్లీ, జూలై 17: సమ్మెసందర్భంలో, తంతి, తపాలా, టెలిఫోన్ వార్తలపై విధించిన సమస్త నిర్బంధాలను ఉపసంహరించినట్లు తంతి తపాలా శాఖ నేడొక ప్రకటన చేసింది.

16 మిల్లీ మీటర్ల సినీ సౌండ్ ప్రొజెక్టరు తయారీ

మద్రాస్ కారాలయం 'కాంకోస్' కృషి

దేశంలోని ఇతర పారిశ్రామిక వాడలకంటే గిండీపద్దగల పారిశ్రామికవాడ బాగా పురోగమించింది. కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, ప్రశంసించి ఉన్నారు. కేంద్ర మంత్రి వ్యక్తం చేసిన ఈ అభినందనీయమైన అభిప్రాయానికి ఈ వాడలోని ఒక సంస్థ ఆమోదంతో ఇంజనీరింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ మణిక్ కొల్లి మహత్తరమైన నిదర్శనాన్ని సంతరించారు. ఈ సంస్థ తన తొలి 16 మిల్లీ మీటర్ల సినీసౌండ్ ప్రొజెక్టర్ ను తయారు చేసింది. లక్షు పారిశ్రామిక రంగంలో ఇదొక ప్రధాన ఘట్టం కానప్పటికీ, ఒక సుహృత్కార్యాన్ని సాధించినట్టుమాత్రం చెప్పక తప్పదు.

గిండీ పారిశ్రామికవాడ సమీపాన సున్నపు విశిష్టమైన మరమత్తు(సర్వీసింగ్) పదుపాయాలను ఈ ఆఫీసు సంస్థ పూర్తి వినియోగించుకోవటం గమనార్హం. దీనిమూలంగా ప్రొజెక్టర్ విడిభాగాలలో సూటికి 80 శాతంలకు తక్కువ గాకుండా దేశీయంగా ఉత్పత్తి చేయటానికి వారికి అవకాశం లభించింది. పోతే 20 శాతం విడిభాగాలనుమాత్రం విదేశాలనుంచి దిగుమతి చేసుకోవటం జరిగింది.

ఇప్పుడు ప్రప్రథమంగా తయారు చేయబడిన ఈ ప్రొటోటైప్ ప్రొజెక్టరుకు పారిశ్రామికవాడ వార్షిక ప్రదర్శనలో ప్రారంభోత్సవం జరుగుతుంది. ఈ సంవత్సరం ఆగస్టునుంచి మామూలు ఉత్పత్తి ప్రారంభం అవుతుందని తెలుస్తున్నది.

ఇంతేకాకుండా 85 మిల్లీ మీటర్ ప్రొజెక్టర్కు కావలసినవర్క్ షాపులు కూడా యీ ఇంజనీరింగ్ సంస్థలో ఉత్పత్తి అవుతున్నాయి. కావలసిన విడిభాగాలలో ఒక్క 10 శాతం మాత్రమే దిగుమతి చేసుకోబడుతున్నాయి. మిగతావి ఇక్కడే తయారవుతున్నాయి. ప్రైవేటులక్షు పారిశ్రామిక పేటలు తమ వస్తువుల తయారీకి కావలసిన వాటిని సాధించటానికి పారిశ్రామిక వాడ ఎంతెగా ఉపకరిస్తుందో ఇది చక్కగా నిరూపిస్తుంది. ఉక్కుకు యంత్రాలు, వేడినీరు కాగేయంత్రాలు, బాయిలర్లు; పారిశ్రామిక సంబంధమైన ప్లాస్టిక్ సరుకులు, సినిమా పరికరాలు, ఈ ఇంజనీరింగ్ సంస్థలో ఉత్పత్తి అవుతున్నాయి.

'కాంకోస్' సినీ సౌండ్ ప్రొజెక్టర్ ప్రత్యేక లక్షణాలు

మరమరలాడే జామ్ — 2/1.6 ప్రమాణంలో గట్టి పూతగల కటకము (హార్ట్ కోటెడ్ లెన్స్) 750 లేక 1000 కొట్ల లాంపు ప్రకాశం 80 శాతం అధిక ప్రకాశము—నిర్దుష్టమైన ప్రొజెక్షను.

ప్రత్యేకమైన మైక్రోఫోను ఫోటో ఇన్పుట్సుతో మంచి సుస్పష్టమైన ధ్వని శక్తివంతమైన 12 వాట్ల ఆంప్లిఫయర్ ఉత్తమమైన 8" స్పీకర్—110 లేక 220 వోల్టుల ఏ.సి మెయిన్ శక్తి మీద పని చేస్తుంది. ప్రత్యేక లోహమిశ్రితమైన ఉక్కు గేర్లుభాగాలు అమర్చబడటంవల్ల తరుచుగా కందెన (లూబ్రికేషన్) చేయవలసిన అవసరం ఉండదు. విద్యుచ్ఛక్తి సహాయంతో చమస్థితిలో అమర్చబడిన సౌండ్ డ్రమ్ము, ఫ్లేమ్-నిశ్శబ్దంగా పనిచేస్తుంది. ఆటో మాటిక్ రీవైండింగ్ ఏర్పాటు పనితనంలోను వస్తువులోను ఏ విధమైనలోపాలు ఉండవని ఒక సంవత్సరం గ్యారంటీ ఇవ్వబడింది.

ఉష్ణదేశాల వాతావరణానికి అనుగుణంగా తయారుచేయబడింది. (ట్రాపికలైజ్) సినిమాకు సంబంధించిన పరికరాల తయారీలో 20 సంవత్సరాల అనుభవంగల భారతీయనిపుణులచే మన ప్రత్యేక అవసరాలకు తగినట్లుగా డిజైను తయారుచేయబడింది.

ఒకే పెట్టెలో అమర్చబడిన పోర్టబుల్ ప్రొజెక్టరు లిడ్ లోకి ఏర్పాటు చేసిన స్పీకరు-రవాణా చేయటం సులభం. దృశ్యాలూర్వకమైన విద్యాబోధనకు, ఇంకా ఫ్యాక్టరీలు, మిల్లులు, తదితర సంస్థలలో పాఠశాలల విద్యకు, సంచారశకటాలలో పంచవర్ష ప్రణాళికా తాలూకు సాంఘిక సంక్షేమము, ఆరోగ్యము, కుటుంబనియంత్రణ, చిన్న మొత్తాలపొదుపు, మద్యపాన నిషేధము, వ్యవసాయము మొదలైన కార్యక్రమాలలో శీఘ్రగతి అనువైనది.

'కాంకోస్'

16 మిల్లీ మీటర్ల సినీసౌండ్ ప్రొజెక్టర్ ఆఫీసు ఇంజనీరింగ్ కార్పొరేషన్ చే భారతదేశంలో తయారుచేయబడినది.

పశ్చిమ, కేంద్ర రైల్వేలలో యథాస్థితి

బొంబాయి, జూలై 17: కేంద్ర ఉద్యోగుల సమ్మె విరమణతో తంతి తపాలాలు, టెలిఫోన్లు, పశ్చిమ, కేంద్ర రైల్వేలలో ఆదివారంనాడు మామూలుగా పనిచేసే పరిస్థితులు నిర్వడ్డాయి.

ఆదివారం సెలవుకావటంవల్ల కేంద్ర ప్రభుత్వం తాలూకు వాణిజ్యసంస్థలు నేడు మామూలుగా పనిచేసే పరిస్థితులు నిర్వడ్డాయి.

రాష్ట్రవార్తలు

గుంటూరు

హిందూ కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యాన స్థానిక థియొసాఫికల్ సొసైటీ హాలులోని వి వే కానందుల జయంతి ఉత్సవం శ్రీ మాచిరాజు నరసింహారావు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు ఎక్కిరాల కృష్ణమాచార్యులు, పి. వి. రమణమూర్తిగార్లు ప్రసంగించారు.

* * *

శ్రీనాగార్జున మూలికా ప్రదర్శనశాల ఆవరణలో ఆయుర్వేద చికిత్సాపద్ధతుల క్రమస్థితిని చర్చించుటకు జరిగిన ప్రత్యేక సమావేశమునకు ఆంధ్ర ప్రదేశ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజు మోహన్ అధ్యక్షతన వహించారు. శ్రీయుతులు వేదాంతం రామకృష్ణమాచార్యులు, అల్లంరామయ్య, గుంటూరు జిల్లా ఆయుర్వేద వైద్య మండలి అధ్యక్షులు శ్రీ శిరిపురపు శేషయాచార్యులు మాట్లాడారు. శ్రీ రాంపల్లి రామజోగి వందనాలతో సభ ముగిసింది.

చీరాల

మార్కండేయ కళాసమితి ద్వితీయ వార్షికోత్సవం మునిసిపల్ థియేటరులో శ్రీ పి. కమలాకరరావు అధ్యక్షతన జరిగాయి. శ్రీ అక్కల కోటయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు శంకరరాజు నాగభూషణరావు ఆర్. వీరాస్వామినాయుడు, రావిపూడి వెంకటాద్రి, కొమాండూరి శ్రీనివాసాచార్యులు డాక్టర్ కె. సదానందరావు, కారెపు అప్పలస్వామి, ఆవుల గోపాలకృష్ణమూర్తి, దాసరి దలపతిరావుగార్లు పాల్గొన్నారు. నాటక ప్రదర్శనలు జరిగాయి. సమితి డాక్టర్ సదానందరావుగారు 116 రూపాయలు, పురపాలక సంఘం అధ్యక్షులు 58 రూపాయలు విరాళమిచ్చారు. కొత్త కార్యవర్గంగా శ్రీయుతులు డాక్టర్ కె. సదానందరావు (అధ్యక్షులు) అయ్యారు సుబ్రహ్మణ్యం (ఉపాధ్యక్షులు) కొజా సుబ్బారావు (కార్యదర్శి) పడవల వెన్నకేశవులు (సహాయ కార్యదర్శి) బంగార రామలింగేశ్వరరావు (నాటక విభాగం అగ్గిపెజరు) గోలు ఓబులు, చిత్రా కృష్ణారావు, శిఖాబొల్లి సత్యనారాయణ, పెండెం క్రిష్ణారావు, దాసర్లు వరదయ్య(సభ్యులు)గార్లు ఎన్నికైనారు.

ఖమ్మం

అఖిలభారత కాంగ్రెసు కార్యాలయం శాశ్వత కార్యదర్శి శ్రీ పి. చక్రవర్తి, ఇక్కడ జరిగిన పట్టణ జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ సేవా సహకార సంఘాల ప్రాధాన్యాన్ని వివరించారు. పంచాయతీ రాజ్య నిర్వహణలో కాంగ్రెసు కార్యకర్తల దృక్పథం మార్పు చెందాలన్నారు. సామాన్య ప్రజలకు దేశం ఎదుర్కొన్న సమస్యలపై చైతన్యం కలిగించాలని కోరారు. శ్రీ హెచ్. రామలింగారెడ్డి సభ్యులకు స్వాగతం చెప్పారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ టి. కృష్ణమూర్తి అభివందనాలు చెప్పారు.

కోరుకొల్లు

భీమవరం తాలూకా కోరుకొల్లులో అన్నపూర్ణాదేవి మహిళాసంఘం యాజమాన్యాన బాలికల ప్రాథమిక పాఠశాలను జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కలిదిండి విజయసరసింహరాజు అధ్యక్షతన జరిగిన సభలో పశ్చిమగోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజుగారు ప్రారంభోత్సవం చేశారు. మహిళాసంఘం అధ్యక్షురాలు శ్రీమతి మంతెన లీలావతమ్మ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ పాఠశాలకు సర్దార్, దండు సూర్యనారాయణరాజు పేరు పెట్టాలని సూచించారు. ఈ సభలో శ్రీ ఉద్దండరాజు రామం (ఎం.పి.) గోకరాజు శ్రీరామరాజు, పెయకూడ వెంకట సుబ్బారావు, శ్రీమతి పరకాల సుశీలమ్మ, గాదిరాజు లక్ష్మమ్మగార్లు ప్రసంగించారు. శ్రీ తిల్లాప్రగడ సత్యనారాయణమూర్తిగారి యోగాసన ప్రదర్శనాలు జరిగాయి. శ్రీమతి లీలావతమ్మగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

మార్కాపురం

మార్కాపురం గృహనిర్మాణ సంఘం కోసం స్థానిక ప్రముఖులు తాత్కాలిక సంఘాన్ని నియమించారు అందులో శ్రీయుతులు పి. వి. రమణయ్య, యం. చలమయ్య, యం. సి. హెచ్. బసవయ్య, ఇ. నరసిరెడ్డి, టి. వి. సుబ్బయ్య, ఇనపకొల్లి అచ్చయ్య, వి. నరసింహారావుగార్లు వున్నారు. సభ్యులను చేర్పించడానికి, వాటా ధనం వసూలు ప్రయత్నాలు చేస్తున్నారు.

భీమవరం

స్థానిక పత్రికసంఘ భవనంలో జరిగిన వసంతిభారతి సమావేశంలో శ్రీ దిసమర్తి సీతారామస్వామి (భీమవరం కళాశాల ప్రాచ్యభాషా పీఠాధిపతులు) రచయిత-సటుడు-ప్రేక్షకుడు అనే విషయంపైన ప్రసంగించారు. ఉపన్యాస ప్రారంభంలో శ్రీ చోడవరపు గాంధర్వప స్వాగతం చెప్పారు. శ్రీ తిరువళ్లి వెంకన్నశాస్త్రి, శ్రీ కందర్ప గౌరీపతి పుష్పమాలలు సమర్పించారు.

విశాఖపట్టణం

పట్టణ హిందీ ప్రేమీమండలి అధ్వర్యాన ఏ. వి. ఎన్. కాలేజీలో హిందీ యోగ్యతాపత్రి వితరణోత్సవము జరిగింది. సభకు ప్రేమీమండలి అధ్యక్షులు శ్రీ పాలూరి సూర్యప్రకాశం అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సూర్యనారాయణపట్నాయక్ హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతాపత్రములు, పుస్తకాలు బహూకరించారు. మండలి కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. ఎస్. నారాయణ వార్షిక నివేదిక సమర్పించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ వేమూగంటి అనంతరావు నవ్యవాదాలతో సభ ముగిసింది.

విశాఖపట్టణ గాంధీతత్త్వ ప్రచారక కేంద్రములో హిందీ భాషాభిమానుల సమావేశానికి దక్షిణ భారత హిందీ ప్రచారసభ విశాఖశాఖ గౌరవ కార్యదర్శి శ్రీ ఎ. వి. ఆర్. ఎస్. నారాయణ అధ్యక్షతన వహించారు. ఆచార్య శ్రీ దిసమర్తి రామస్వామి హిందీ శిక్షణ తిరగతులకు ప్రారంభోత్సవము గావించారు. శ్రీయుతులు ఏ. శ్రీహరిరావు, కె. వి. సుబ్బారావు, శ్రీమతి ఎం. సూర్యకాంతమ్మ ఉపన్యసించారు. శ్రీ కీర్తి రామమూర్తి వందన సమర్పణతో సభ ముగిసింది

కవుతరం

శ్రీ కొనూరి దామోదరయ్య పరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూలులో వన మహోత్సవం, ప్రణాళిక బాగోత్సవాలు వైభవంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. ఎస్. కృష్ణమూర్తి ఈ ఉత్సవాల ఉద్దేశ్యాలను వివరించారు. 30 సంవత్సరాలుగా సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులుగా పని చేసిన శ్రీ పి. సుబ్బారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంలో ఉపాధ్యాయులు ఆయనకు వీడ్కోలు విందు చేశారు. భగవద్గీత, చేతికర్ర బహూకరించారు.

పల్లూరు

పల్లూరు హైస్కూలు ఎస్. సి. సి. విద్యార్థులు స్కూలు ముందు భాగమున ఒక పర్లాంగు గోడను శ్రమదానంతో నిర్మించినందుకు విద్యార్థులను కొనియాడుతూ పంచాయతీబోర్డుఅధ్యక్షులు శ్రీ వల్లూరి నరసింహమూర్తి, స్కూలు హెడ్ మాస్టరు శ్రీ చేమూరి శేషగిరిరావు మాట్లాడారు.

పొన్నూరు

సీనియర్ టెక్ గ్రూపులో ఎనిమిదవ తరగతి పరీక్షలో గెలుపొందినవారికి సర్టిఫికెట్లు బహూకరణసభ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. వంకయ్య అధ్యక్షతన జరిగింది. వి. వి. యస్. కాలేజి ప్రిన్సిపాల్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు పి. బుచ్చినాయుడు, వి. సుబ్బారాయుడు, కె. వంకయ్యగార్లకు సన్మానం జరిగింది. సభలో శ్రీయుతులు పి. శ్రీరామిరెడ్డి (హెడ్ మాస్టరు.) ఎ. ఆదినారాయణ, (సీనియర్ డిప్యూటి ఇన్స్పెక్టరు) పి. వెంకటరత్నం, జి. గోపాలకృష్ణమూర్తి, పి. సుబ్బయ్య, డి. నారాయణరావు, కె. యల్. కొంతారావుగార్లు సభలో ప్రసంగించారు.

కర్నూలు

ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి శాసన సభనుండి తిరిగి ఎన్నికైనందుకు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిని అభినందిస్తూ నందికొట్కూరు తాలూకా, పట్టణ కాంగ్రెసు సంఘాలు సమావేశ సభ ఏర్పాటు చేశారు. సభకు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణమూర్తి అధ్యక్షతన వహించారు. శ్రీయుతులు వి. చెన్నారెడ్డి, వి. తిమ్మారెడ్డి, కేవగిరిరావు, తిలక్, గంగిరెడ్డి, తిరుపతియ్య అచారి, యం. పుసేనప్ప, సంగయ్య యింకా తదితరులు శ్రీ సుబ్బారెడ్డిసేవను కృషిని కొనియాడుతూ మాట్లాడారు.

సంగం జాగర్లమూడి

స్థానిక మహిళా సమాజం సర్వసభ్య సమావేశం భారతి శిశు సంక్షేమ సంఘం ఆంధ్రశాఖ గౌరవ కార్యదర్శి శ్రీ పి. సి. ఆర్. అంజనేయులు అధ్యక్షతన జరిగింది. సమాజం కార్యదర్శి శ్రీమతి కొత్తిరంగమాంబ నివేదిక సమర్పించారు. కొత్త కార్యవర్గంగా శ్రీయుతులు పి. జానకమ్మ (అధ్యక్షురాలు) కె. రంగమాంబ (గౌరవ కార్యదర్శి) పి. రాజ్యలక్ష్మమ్మ (సహాయ కార్యదర్శి) కె. లక్ష్మీనరసమ్మ (కోశాధికారి) పి. విమలాదేవి, పి. సరోజినీదేవి, కె. సీతారామమ్మ, డాక్టర్. కె. సత్యవతి, కె. తాయారమ్మ (సభ్యులు) గార్లు ఎన్నికైనారు.

సామర్లకోట

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు ముస్లిం సంఘం శ్రీ ఎం. ఏ. సత్తార్ అధ్యక్షుడైన ఇక్కడ సమావేశమైన కాసేపు పరిషత్తుకు ఈ సభ్యత్వం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెసు ముస్లిం అభ్యర్థులు శ్రీయుతులు అబ్దుల్ యూసఫ్, కె. మహమ్మద్దీన్ బోడిపోతవరంపట్ల అందోళనను ప్రకటించారు. ఇది రాష్ట్రంలోని మైనారిటీ వర్గాలు ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తున్నదంటూ ఈ సందర్భంలో మైనారిటీలకు జనాభాకు బట్టి ప్రాతినిధ్యమివ్వాలని అఖిలభారత కాంగ్రెసు సంఘం పంపిన సర్క్యులర్ ను గుర్తుకు తెచ్చారు. ఆంధ్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు పరిశీలన ప్రతినిధులను ఎన్నుకున్నప్పుడు ఇలాంటి పొరపాటులు సంభవించేవి కావన్నారు.

ఏజంట్లు కావలెను

అనేక రంగుల కలియికలతోగల మా ఆఫ్ సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు లాభసాటి మరతులపై బుక్కు చేయుటకు పలుకుబడిగల ఏజెంట్లు కావలెను. పండగలాదిగా కొత్తివమునాలు గలవు. ఏజెన్సీ మరతులకు వ్రాయండి: Calendar Man, 92, Pathuriaghat street, Calcutta-6.

రెడ్డి అండ్ కో! 1920 రిజిస్టర్డు
శ్రీకృష్ణాశ్రమము
గోపాలపురం H.O
బాల్లి, మేహపొడ, చర్మ, సుఖ, వాతములకు, గ్యారంటీ చికిత్స
కేట్లాగుసహా ఉచితం

డెంటానిక్
అంటి సెప్టిక్ టూత్ పౌడరు
రోజూ వాడుటకు అదరవృద్ధమైనది.
DENTONIC
ANTISEPTIC TOOTH POWDER
దంతములకు మెరుగునిచ్చును
చిగుళ్లకు బలమిచ్చును
నోటి దుర్వాసన పోగొట్టును
మనోహరమైన వాసనిచ్చును
బెంగాల్ కెమికల్
కలకత్తా: బొంబాయి: కాన్పూరు.
ముద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు ఆర్. ఎల్. గొండర్ & కం.
59, బందరువీధి, మద్రాసు-1.
ఆంధ్రస్టేటుకుడిస్ట్రిబ్యూటరుమెసర్సు
సత్యనారాయణపార్థసాని, కుమ్మరివీధి
విజయవాడ-1. & విజయవగరం.

R.S.
DAYAL INK REGD.
దయాల్ ఇంక్
BEST FOR ALL PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA

కొత్త సన్‌లైట్ చాలా బట్టలను ఉతికింది
-అట్లు చేసినట్టిది దాని అదనపు నురగ

ఆ బొమ్మకు చాలా మంచి బట్టలే కావాలి! మీ తన బొమ్మ కోసం తన దుస్తులే గాక, తన అక్కచి, అమ్మచి కూడా వాడి చూస్తుంటుంది. అవన్నీ చాలా కొత్త సన్‌లైట్‌తో శెల్లగాను కాంతిగాను ఉతుకబడి వట్టివి. ఆ బట్టలన్నిటినీ చూడండి, దుప్పట్లు, తువ్వాళ్లు! చాలా బట్టలు అంత కొత్త సన్‌లైట్‌తో ఉతుక బడినవి.
కాని అధిక నురగ అన్ని ఎక్కువ బట్టలను ఉతుకును మరియు బట్టలోని ప్రతి మరకనీ అణువునూ చొచ్చుకుందానే తొలగించి వేయును! మీ బట్టలను ఉతుక కొనుటకు సన్‌లైట్ వాడండి!

సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్‌వారి ఉత్పత్తి

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad.
Phone: Madras 2644 & 21847 Hyderabad: 8202.

పురపాలక సంఘాలకు ప్రభుత్వ హెచ్చరిక

అధికారదుర్వినియోగం జరిగినట్లు ఆరోపణ

సామర్లకోట, జూలై 17: సామర్లకోట పురపాలక సంఘంలో అధిక సంఖ్యాక వర్గంగాఉన్న కమ్యూనిస్టు సభ్యులు పార్టీ ప్రయోజనాలకోసం అధికారాన్ని దుర్వినియోగంచేసి, పురపాలకసంఘాల చట్టంలోని నిబంధనలను అతిక్రమించారని ఆరోపిస్తూ, సంజాయిషీ చెప్పవలసిందని రాష్ట్రప్రభుత్వం తాఖీదు పంపింది.

ఈ పరిపాలనలో శాసనంలోని 41 (1) కింద శ్రీంధ పురపాలక సంఘాన్ని ఒక సంవత్సరంపాటు దేనుకు రద్దు చేయరాదో, తాఖీదు అందిన తేదీ లగాయతు 30 రోజులలోగా తెలియజేయాలనికూడా ప్రభుత్వం పేర్కొన్నది.

ప్రభుత్వం చేసిన ఆరోపణలు: "పురపాలక సంఘం బుద్ధిపూర్వకంగా, ప్రతిపక్ష సభ్యుల వార్డులలో ప్రాథమిక పథకాలు కలిగించటంపట్ల కూడా అశ్రద్ధ చూపించింది. ఈ వార్డులలో జరగాలని కమీషనర్ సూచించిన పనులు పెట్టుబడి పనులను మినహాయించింది. పురపాలక సంఘాధ్యక్షునికి అనుకూలురుగా ఉంటే ఇద్దరు సభ్యుల వార్డులలో రెండు తప్ప మిగతా పనులన్నీ చేయించింది."

ఈ పురపాలక సంఘం కూడాలలో ప్రారంభించిన మొత్తం 11 పనులలో (రు. 28,215 ఖర్చు కాగల పనులు) రెండు పనులు మాత్రమే (రు. 530 ఖర్చు కాగల పనులు) ప్రతిపక్ష సభ్యుల వార్డులకు సంబంధించినవి. పురపాలక సంఘం పక్షపాతం, పార్టీ అభిమానంతో మెడిసిన పైఖరి ఈ చర్యవల్ల కూడా చూపించబడుతోంది.

"రు. 1000, అంతకు తక్కువ ఖర్చు అయ్యే పనులను పురపాలక సంఘం తమకు కాంట్రాక్టర్లు సంఘం, ఇద్దరు కాంట్రాక్టర్లకు మాత్రమే అప్పగిస్తూ, పక్షపాతం చూపుతోంది. వీరిద్దరు పురపాలక సంఘాధ్యక్షుని వర్గానికి చెందిన వారు. అంతే కాక జరుగవలసిన పనులను విభజించటం లేదు. సమాజిక కాంట్రాక్టర్లు 16 మంది ఉండగా, ఇద్దరికి మాత్రమే పనులు అప్పగించటం పురపాలకసంఘం పక్షపాతానికి నిదర్శనం.

"రాజమండ్రి ప్రభుత్వ న్యాయవాది ఇచ్చిన సలహాను పెడచెవిని పెట్టి, సివిల్ కోర్టులలో జిల్లా మున్సబులు ఇచ్చిన తీర్పులపై అప్పీళ్లుచేసి పురపాలక సంఘం నిధులను వృథాగా ఖర్చుచేయటం జరిగింది."

"పురపాలక సంఘాధ్యక్షుడు న్యాయవాదిగానూ, ఎనిమిదిమంది కాన్సిలర్లు కార్యవర్గ సభ్యులుగాను వ్యవహరిస్తున్న డి. ఎస్. ఎ. కార్మిక సంఘం, కమీషనర్ అనుమతి నిరాకరించిన మాడుట కూడా భవనాల నిబంధనలను అతిక్రమించి ప్రహరీగోడ, షెంకుటిట్లు నిర్మించింది. ఆ తరువాత కమీషనర్ ఆక్షేపణలను పడగొట్టించేందుకు పూనుకోగా, కార్మిక సంఘం విజ్ఞప్తి పై పురపాలక సంఘాధ్యక్షుడు ఈ విషయాన్ని పురపాలక సంఘం ముందు ఉంచారు. ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించినా పురపాలక సంఘం అస్పష్టమైన తీర్మానాన్ని ఆమోదించింది. కార్మిక సంఘ భవనాన్ని కమీషనర్ పడగొట్టించ కుండా నిరోధించేందుకు, కాలయాపన చేయడానికి మాత్రమే ఈ తీర్మానం ఉద్దేశింపబడింది." (స్వ. వి.)

చిత్రకూటం

హైదరాబాద్, జూలై 18: భద్రాద్రి ఆలయం అభివృద్ధి విషయంలో ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఈ క్రింది విషయాలు కూడా తమ నివేదికలో పొందుపరిచారు

'చిత్రకూటానికి ఎదురుగా వున్న ఖాళీ స్థలంలో ఇప్పుడు పాటక చేరీలు జరుగుతున్నాయి. చక్కని కాలక్షేపము జరుగుటకు వీలుగా ఇక్కడ ఒక మంటపాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. చిత్రకూటాన్ని చక్కని మందిరముగా మార్చాలి. ఆలయానికంతకు నాలుగువైపుల నాలుగు గోపురాలు మాత్రమే వుండాలి. ప్రధాన ద్వారాని కెదురుగా రాజ గోపురాన్ని నిర్మించాలి. భద్రగిరిపై చక్కని పుష్కరిణి నిర్మించాలి. యాత్రికులకు సత్రాలు కట్టించాలి. స్వామివారి కల్యాణోత్సవానికి రమ్యమైన కల్యాణ మండపాన్ని నిర్మించాలి. యాత్రికులదగ్గర డబ్బు పుచ్చుకొని భోజనము ఫలహారము పెట్టే వసతిని దేవస్థానమువారు కల్పించాలి."

"ఏమిచేసినా ఈ